


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 16-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 161 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# రక్తచరిత్ర

- వైఎస్ వివేకాది హత్యే .. పోస్టుమార్టం నివేదికలో వెల్లడి
- రంగంలోకి క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్
- వివేకా దేహంపై ఏడుచోట్ల కత్తిపోట్లు
- నేడు అంత్యక్రియలకు భారీ ఏర్పాట్లు
- మృతదేహం వద్దకు చేరుకున్న వైఎస్ కుటుంబ సభ్యులు

కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డిది హత్యేనని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆయన హత్యకు గురైనట్టు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైనట్టు పోలీసులు తెలిపారు. కడపలోని రిమ్స్ వైద్యులు పోస్టుమార్టం అనంతరం ఆయన భౌతికకాయాన్ని పులివెందులకు తరలించారు. ఆయన శరీరంలో ఏడు చోట్ల బలమైన గాయాలు ఉన్నట్టు వైద్యులు వెల్లడించారు. తలలో రెండు వైపులా కత్తితో పొడిచిన గాయాలు ఉన్నాయని, అలాగే, ఛాతి, చేతిపైనా కత్తిపోట్లు ఉన్నట్టు తెలిపారు. మొత్తంగా శరీరంపై ఏడు చోట్ల కత్తి పోట్లు ఉన్నాయని స్పష్టంచేశారు.

వివేకానంద రెడ్డి శుక్రవారం ఉదయం పులివెందులలోని తన తరువాయి 2లో..





తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో పోలీసులకు కొత్త అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- ముందుగా వివేకా మృతదేహాన్ని చూసిందెవరు?
- ఎన్ని గంటలకు మృతదేహాన్ని గుర్తించడం జరిగింది?
- పోలీసులకు ఎన్ని గంటలకు సమాచారం ఇచ్చారు..?
- పోలీసులు వచ్చేలోపుగా వివేకా ఇంటికి ఎవరెవరు వచ్చారు?
- వచ్చిన వారు ఏం చేశారు?
- బాత్ రూంలోని మృతదేహాన్ని బెడ్ రూంలోకి మార్చిందెవరు?
- బెడ్ రూంలో రక్తం మరకలను తుడిచింది ఏవరు?
- రక్తం మరకలను తుడవమని చెప్పిందెవరు?
- వివేకా మృతి చిన్న విషయమే.. కేసు వద్దు అని ఎందుకన్నారు?
- కేసు అవసరం లేదని అవినాష్ రెడ్డి అన్నారన్న మాట నిజమేనా?
- వివేకా కూతురు, అల్లుడు హైదరాబాద్ నుంచి పోలీసులతో మాట్లాడిన
- తర్వాతే కేసు నమోదు చేశారా?
- నుదుటిపై గాయాలు ఎందుకున్నాయని వివేకా కూతురు నిగ్గదీశారా?
- ఒంటిమీద అంత పెద్ద పెద్ద గాయాలు ఉంటే గుండెపోటు, సహజ
- మరణం అన్న మాటలు ఎందుకొచ్చాయి? హత్యగా స్పష్టంగా కన్పిస్తున్న
- గుండెపోటు అని ఎందుకు ముందు ప్రకటించారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నాన్న మరణవార్త జీర్ణించుకోలేకపోతున్నా

### వివేకాకు జగన్ నివాళి



కడప: మాజీ మంత్రి, తన చిన్నాన్న వివేకానంద మరణవార్త తెలిసి వైకాపా అధినేత వైఎస్ జగన్ పులివెందుల చేరుకున్నారు. పులివెందులలోని వివేకా నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ హత్య ఎలా జరిగిందనే అంశంపై కుటుంబ సభ్యులను జగన్ ఆరా తీస్తున్నారు. కడప ఎస్పీ, కర్నూలు డీఐజీ జగన్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు.

స్నానాల గదిలో వివేకానంద రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా.. ఆయన సహాయకుడు కృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివేకా శరీరంపై తరువాయి 2లో..

## వివేకా హత్యపై సీబీఐ విచారణ జరిపించాలి

### విజయ సాయిరెడ్డి డిమాండ్



హైదరాబాద్: వైఎస్ కుటుంబాన్ని పూర్తిగా లేకుండా చేయాలనేది తెదేపా కుట్ర అని వైకాపా ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య వెనుక కుటుంబ కలహాలు ఏమీ లేవని చెప్పారు. గురువారం కూడా వివేకా ప్రచారంలో పాల్గొన్నారన్నారు. ఈ హత్య కేసు సూత్రదారులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అని.. వారిద్దరి మద్దతుతోనే మంత్రి ఆదినారాయణ రెడ్డి ఈ హత్య చేయించారని విజయ సాయిరెడ్డి ఆరోపించారు. ఏపీ పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తరువాయి 2లో..

## ఆధారాలు సేకరించాం

- త్వరలోనే నిందితులను పట్టుకుంటాం
- ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ

మాజీ మంత్రి వివేకానందరెడ్డిది హత్యగా ప్రాథమికంగా నిర్ధారించినట్టు కడప జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ వెల్లడించారు. ఆయన శరీరంపై ఏడు గాయాలు ఉన్నట్టు స్పష్టంచేశారు. నుదిటిపై రెండు లోతైన గాయాలు, తల వెనుక తరువాయి 2లో..



## వివేకా మృతిపై అత్యున్నతస్థాయి దర్యాప్తు జరిపించాలి

- నిందితులు ఏ స్థాయి వారైనా కఠినంగా శిక్షించాలి
- వివేకా కుటుంబ సభ్యులకు చంద్రబాబు ప్రగాఢ సానుభూతి



అమరావతి: మాజీ మంత్రి, జగన్ చిన్నాన్న వివేకానంద రెడ్డి మృతి పట్ల అనుమానాలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు ఆయన పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారులు, కడప జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడారు. వివేకానందరెడ్డి మృతిపై అత్యున్నత స్థాయిలో దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందం తరువాయి 2లో..

# వివేకా మృతిపై రాజకీయరంగు

- నిజానిజాలను తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- టీడీపీ నేతలే హత్య చేయించారంటూ వైసీపీ ఆరోపణలు

కడపః మాజీ మంత్రి, వైఎస్ సోదరుడు వైఎస్ వివేకానంద రెడ్డి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో వాస్తవాలను వెలికి తీసేందుకు సీనియర్ అధికారి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయనది సహజ మరణం కాదని వివేకానందరెడ్డి పీఏ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. సిట్ బాధ్యతలను కడప అదనపు ఎస్పీ బి. లక్ష్మీనారాయణకు ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటికే ఘటన స్థలాన్ని డాగ్ స్క్వాడ్ పరిశీలించింది. కాగా, కుటుంబ సభ్యులు వైఎస్ వివేకానంద రెడ్డి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో టీడీపీ నేతల పాత్ర ఉందటూ వైసీపీ నేతలు ఆరోపించడం దీనికి రాజకీయ రంగు పులుముకుంది.

అయితే, వైసీపీ ఆరోపణలను టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. వివేకానందరెడ్డి మృతిని కూడ వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కేసు దర్యాప్తునకు రంగంలోకి దిగిన పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులను కూడా రప్పించి ఘటనా తరువాయి 2లో..




## పవన్ సీఎం కావాలి

లక్నో: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఏపీ ముఖ్యమంత్రి కావాలన్నది తన అభిమతమని బీఎస్పీ అధినేత్రి మాయావతి అన్నారు. లక్నోలో శుక్రవారం మాయావతితో పవన్ కల్యాణ్ భేటీ అయిన విషయం తెలిసిందే. తరువాయి 2లో..









## న్యూజిలాండ్‌లో మసీదుల్లో కాల్పుల కలకలం

### 49 మంది మృతి

వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌లోని క్రైస్ట్‌చర్చ్ నగరంలో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. నగరంలోని రెండు మసీదుల్లో గుర్తుతెలియని దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం కావడంతో మసీదు వద్ద ప్రార్థనలు చేసే ముస్లింల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వీరిని లక్ష్యంగా చేసుకుని దుండగులు దాడికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. నల్లరంగు దుస్తులు ధరించిన ఓ వ్యక్తి తొలుత అల్ నూర్ మసీదులోకి చొరబడి విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఘటనా సమయంలో అల్ నూర్ మసీదులో దాదాపు 300 మంది ఉన్నట్లు తరువాయి 2లో..

# లక్ష్యాలు సాధించని మిల్లర్లపై చర్యలు : జె.సి. వెంకటరమణారెడ్డి



విజయనగరం: నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఈ నెల 20వ తేదీలోగా బియ్యాన్ని గొదాముల నుంచి రైస్‌మిల్లర్లు తరలించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. ఎందుకు మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలపాలని ప్రశ్నించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన పౌరసరఫరాల సంస్థ అధికారులతో, మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. కొంతమంది డీలర్లు క్రియాశీకంగా పనిచేస్తున్నారని, మరికొందరు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. పౌరసరఫరాల సంస్థ అధికారులు ప్రతి గౌడౌన్‌లో ఉన్న ఖాళీల వివరాలు తెలియజేయాలన్నారు.

40శాతం కంటె తక్కువ చేసిన వారి వివరాలు వెంటనే పంపించాలని ఆదేశించారు. 17వ తదేఈ నాటికల్లా వివరాలు ముందుంచాలని తెలిపారు. జిల్లాలో 190 మిల్లుల్లో 100 మిల్లులు అనుకున్న లక్ష్యాలను పూర్తిచేస్తే ధాన్యం సేకరణకు పై నుంచి అనుమతి తీసుకోవడానికి అవకాశముంటుందన్నారు. వాతావరణ మీద..కూలీల మీద నెపం నెట్టవద్దని హెచ్చరించారు. అయిదు రోజుల్లో లక్ష్యాలకు చేరువ కాకపతే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ అధికారి ఎన్.సుబ్బరాజు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ షర్మిళ, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

యానాం : యానాంలోని పదవతరగతి పరీక్షల కేంద్రాలలో పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తెలిపారు. ఈనెల 18 నుండి మార్చి 3వతేదీ వరకు మూడు కేంద్రాలలో 825 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. పరీక్షా సమయం 9.30 ఎ.ఎం. నుండి 12.15 పి.ఎం. వరకు జరుగుతాయన్నారు. విద్యాశాఖా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిసి కెమెరాల నీడలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

## నెల్లిమర్ల జనసేనకు మాధవీలత



విజయనగరం: జిల్లాలో చాలా ప్రతిష్టాత్మకమైన అసంబ్లీ నియోజక వర్గం నెల్లిమర్ల ఇక్కడ నుంచి అయిదు సార్లు అసంబ్లీకి ఎంపికైన పి.సాంబ శివరాజు.. తెలుగుదేశం నుంచి పతివాడ నారాయణ స్వామి లాంటి దిగ్గజాలతో పోటీపడడానికి లోకం మాధవీ లత అభ్యర్థిత్వాన్ని జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ బరిలోకి దింపారు. మాధవీ లత విద్యావేత్త భోగాపురం మండలం ముంజేరు గ్రామం ఆమె స్వస్థలం.విశాఖలో ఏ.యు ఇంజినీరింగ్ కళాశాల్లో బి.టెక్ చేశారు. తర్వాత యుఎస్ఏలో ఎం ఎస్.కంప్యూటర్స్ విద్యనభ్యసించారు. ఎం.డిఆ.ఎ...ఎంసిఐ పూర్తిచేసి మిరాకిల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రూప్ ఆప్ ఇనిస్టిట్యూట్‌సకు కరస్పాండెంట్‌గా, కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. మిరాకిల్ గ్రూప్ ఆఫ్ కంపెనీలకు గ్లోబల్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. అలాగే జనసేన పార్లమెంటరీ జనసేన పార్లమెంటరీ కమిటీ ప్రాంతీయ కార్యదర్శిగా ఉంటూ నెల్లిమర్ల అసెంబ్లీ స్థానానికి జనసేన నుంచి పోటీ చేస్తున్నారు. శుక్రవారం ఆమె భోగాపురం పరిసర ప్రాంతాల్లో అనేక గ్రామాల్లో పర్యటించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తెలుగు, ఆంగ్ల, హిదీ అనర్గళంగా మాట్లాడగలరు. అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల గ్రామస్థాయి నుంచి ఈమె పేరు అందరికీ సుపరిచితమే.

## బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి

పెదగంట్యాడ : పెదగంట్యాడ యాతపాలెంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. మద్యం విక్రయిస్తున్న గుడ్డి సత్యవతి అరెస్టు చేశారు. ఆమె నుంచి 20 క్వాటర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. తదుపరుఇ చర్యల నిమిత్తం ఆమెను న్యూపోర్టు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈసందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మహేంద్ర మాట్లాడుతూ లేకుండా మధ్యం విక్రయాలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

## గుర్తు తెలియని యువకుడు దారుణహత్య

పెదగంట్యాడ : విశాఖ స్టీల్‌ప్లాంట్ గేటు సమీపంలో గుర్తు తెలియని యువకుడు దారుణ హ్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతనిని హతమార్చి బురదలో తలభాగాన్ని కప్పిపెట్టారు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్టీల్‌ప్లాంట్ పోలసీఉలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరంతరం వాహనాలపై నిఘా

రావికమతం : ఎన్నికల నేపథ్యంలో తట్టబంద కూడలి వద్ద ప్రత్యేకంగా పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేసి అక్కడ నుంచి నిరంతరం వాహనాలపై నిఘా పెట్టినట్లు కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కొత్తకోట పోలీస్ సర్కిల్ పరిధిలోని రోలుగుంట, కొత్తకోట, రావికమతం, పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం, నగదు రవాణా జరగకుండా అడ్డుకునేందుకు దృష్టిసారించామన్నారు. ఇందులో భాగంగానే తట్టబంద వద్ద పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సందర్భంగా రావికమతం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చినపాచిల, మేడివాడ, గర్నికం, గొంప గ్రామాల్లో ఇప్పటికే 52 మంది పై బైండోవర్ కేసులు పెట్టామని, మరో 50 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## 272 మందిపై బైండోవర్ కేసులు

కొయ్యూరు : ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ కోరారు. డౌనూరు, చిట్టింపాడు, గోకవరం గ్రామాల్లో మూడు రోజులుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మద్యం, బెల్టుషాపుల నిర్వహించినా, విక్రయాలు చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దన్నారు. చీరలు, నగదు, మద్యం పంపిణీ చేసే వారిపై సమాచారం ఇవ్వాలని కోరారు. కొయ్యూరు సర్కిల్ పరిధలో 272 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న విజయ్

నర్సీపట్నం : బలిఘట్టంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంతో పూరిల్లు కాలిపోయి నిరాశ్రయులైన కుటుంబానికి అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన గుండా లక్ష్మి నివసిస్తున్న పూరిల్లు అగ్ని ప్రమాదంలో ఇటీవల కాలిపోయింది. దాంతో గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలంతా కలిసి బాధిత కుటుంబానికి రూ. 17వేల ఆర్థిక సహాయం అందజేయగా దానికి తోడు విజయ్ మరో రూ.15వేలు కలిపి మొత్తం రూ.32వేల ఆర్థిక సహాయం అందించారు. ఇటువంటి బాధితులను ఆదుకునేందుకు అంతా ముందుకు రావాలన్నారు. అధికారుల దృష్టికి ఇటువంటి వారి సమస్యలు తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు.

## పెద్దాపురం 'జనసేన' అభ్యర్థిగా తుమ్మల?

పెద్దాపురం : రానున్న సాధారణ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, తమ అభ్యర్థులుగా పోటీ చేయడానికి పేర్లు ప్రకటించినప్పటికి, రాష్ట్రంలో జనంతో ముందుకు దూసుకుని వస్తున్న 'జనసేన' పార్టీ పెద్దాపురం అభ్యర్థిగా తుమ్మ రామస్వామి(బాబు) పేరు ప్రస్తుతం ప్రచారంలో ఉన్నది. ఇంతవరకు 'జనసేన' తమ అభ్యర్థిని ప్రకటించకపోయిన పార్టీ ఆవిర్భావం నుండి ప్రతి సమావేశం ఏర్పాటు చేసి, నిర్వహించి, జనాన్ని సమీకరించుచున్న తమ్ముల రామస్వామిబాబుపై జనసేన కార్యకర్తలు ఆసక్తిని చూపుతున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో కార్యకర్తలు, అభిమానులు మరియు బంధువర్గం ఉన్న తుమ్మల రామస్వామిబాబుకి జనసేన టిక్కెట్ తప్పక కేటాయించాలని కోరుతున్నారు.

ఇంతవరకు పెద్దాపురం అభ్యర్థి పేరు ప్రకటించకపోవడంతో నిరాశలో ఉన్న కార్యకర్తలు, అభిమానులు, పెద్దాపురం 'జనసేన' అభ్యర్థిగా తుమ్మల రామస్వామిని ప్రకటించాలని కోరుతున్నారు.

### అనిట్స్‌లో రేడియన్ 2కె19
## సాంకేతిక సదస్సు ముగింపు




భీమునిపట్నం : సంగివలస అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విభాగంలోని హీలియోస్ మరియు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో రేడియన్2కె19 సాంకేతిక సదస్సు శుక్రవారం ఘణంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏ యు రెక్టార్ పాలకమండలి సభ్యులు ఆచార్య ప్రసాదరావు ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 వ దశాబ్దం సాంకేతిక విప్లవం లో పెనుమార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. సాంకేతిక విజ్ఞానం తో పాటు విద్యార్థులు జట్టుగా కలిసే విదానం అలవాటు చేసుకోవాలని అన్నారు. అలాగే ఐటి రంగం లో వచ్చే మార్పులను తెలుసుకోవాలని, విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని పెంపొదించు కోవాలని అన్నారు. అలాగే సరైన ప్రణాళికతో విద్యార్థుల లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ప్రతీ విద్యార్థి తన జీవితాన్ని ఆస్వాదిస్తూ ఎదరు వచ్చే అవరోదాలను అదిగమించాలని కోరారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రసాదరావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటి విభాగపతి మరియు పాలక మండలి సభ్యులు ఏయు ఆచార్య సురేష్ చిట్టినేని, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జనసేన పార్టీ గుర్తు
## గాజుగ్లాసు ప్రచార కార్యక్రమం



గాజువాక : గాజువాక 53 వ వార్డు వడ్లపూడి ముస్తఫా సెంటర్ శుక్రవారం సంత లో జనసేన పార్టీ ఎన్నికల గుర్తు ఆయన గాజు గ్లాసు ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. 53 వ వార్డు జనసేన నాయకులు శ్రీ బలిరెడ్డి నాగేశ్వర రావు మరిసా నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక జనసేన నాయకులు గాజువాక ప్రథమ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంతలో జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజు గ్లాసులో " టీ " పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సంతకు వచ్చిన ప్రజలందరికీ జనసేన పార్టీ సిద్ధాంతాలను మేనిఫెస్టోలో ముఖ్య అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డిపిఆర్ చందు , కర్రీ నాగేశ్వర రావు, కర్రీ నూకరాజు, ద్రోణ ద్రి సూరి అప్పారావు, కాదాశీను , కాకి మధు, కర్రి రాజు, నెల్లి నీలకంతం, ఇందల శ్రీధర్, బోనెల కిరణ్, గోకాడ నూకరాజు, కుమార్, నాగు, నాగేంద్ర, ద్వారపూడి అప్పారావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## రక్తచరిత్ర

నివాసంలో రక్తపు మడుగులో పడి ఉండటంతో ఆయన కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తంచేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. హత్య కోణంలోనే పోలీసులు దర్యాప్తును వేగవంతం చేస్తున్నారు. పులివెందులలో వివేకా నివాసానికి వెళ్లిన ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ సుమారు రెండు గంటల పాటు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దీన్ని హత్యగా నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు, వివేకా మరణం హత్యగా తేలడం సంచలనంగా మారింది. ఎవరు హత్య చేశారు? ఎందుకు చేశారు? దీనిలో కుట్ర కోణాలేంటనే దానిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దారుణానికి ఎవరు పాల్పడ్డారనేది తేల్చేందుకు అన్ని కోణాల్లో దృష్టిసారిస్తున్నారు. పులివెందులలోని వివేకా నివాసానికి వైఎస్ విజయమ్మ చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఆధారాలు సేకరించాం

భాగంలో మరో గాయం, ఛాతి, తొడ భాగంలోనూ గాయాలు ఉన్నట్టు గుర్తించామని వెల్లడించారు. ఈ హత్యకు సంబంధించి తాము కొన్ని ఆధారాలు సేకరించినట్టు చెప్పారు. ఘటనా స్థలంలో కొన్ని వేలిముద్రలు గుర్తించామని, అవి ఎవరివో తేల్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ హత్య ఎవరు చేశారు? ఎందుకు చేశారనే కోణంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారిస్తుందని చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని స్పష్టంచేశారు. ఈ కేసు విచారించి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.

### వివేకా మృతిపై సిట్ ఏర్పాటు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసింది. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు కడప జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ సిట్ ఏర్పాటైంది. ఈ కేసును విశ్లేషించేందుకు ఫోరెన్సిక్ నిపుణులను ప్రత్యేకంగా రప్పిస్తున్నామని, ఘటనా స్థలిని క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ క్షుణ్ణంగా పరిశీలించిందని తెలిపారు. విచారణలో ఎవరి పాత్ర ఉన్నట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కేసు దర్యాప్తును సీఐడీ అదనపు డీజీ అమిత్ గార్గ్ పర్యవేక్షించనున్నారు.

## చిన్నాన్న మరణవార్త జీర్ణించుకోలేకపోతున్నా

ఏడు గాయాలు ఉన్నట్టు పోస్టుమార్టం నివేదికలో రిమ్స్ వైద్యులు తేల్చడంతో పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. వివేకా హత్యతో పులివెందులలో విషాదం నెలకొంది. ఆయన నివాసం వద్దకు భారీ సంఖ్యలో కార్యకర్తలు చేసుకున్నారు. శనివారం వివేకా అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది.

## వివేకా హత్యపై సీబీఐ విచారణ జరిపించాలి

తాబేదారులుగా ఉన్నారని.. రాష్ట్రంలోని చాలా హత్య కేసుల్లో తెదేపా ప్రమేయముందన్నారు. ఏపీ పోలీసులపై తమకు నమ్మకం లేదని చెప్పారు. సిట్ కూడా డీజీపీ నేతృత్వంలోనే పనిచేస్తుందని.. డీజీపీపైనా తమకు నమ్మకం లేదన్నారు. అందుకే వివేకా హత్యపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఈసీకి లేఖ రాస్తామని విజయసాయిరెడ్డి చెప్పారు.

## వివేకా మృతిపై అత్యున్నతస్థాయి దర్యాప్తు జరిపించాలి

విచారణ జరపాలని సూచించారు. దోషుల్ని వెంటనే అరెస్టు చేసి, నిందితులు ఏ స్థాయి వారైనా కఠినంగా శిక్షించాలని సీఎం అధికారులను సూచించారు. వివేకానంద రెడ్డి మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తంచేయడంపై అప్పటికప్పుడు డీజీపీ, ఇంటెలిజెన్స్, కడప జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడారు. వివేకా కుటుంబ సభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

వైఎస్ వివేకానంద అనుమానాస్పద మృతిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లు కడప ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ వెల్లడించారు. అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఈ సిట్ ఏర్పాటైంది.

## వివేకా మృతిపై రాజకీయరంగు

స్థలంలో ఆధారాలను సేకరించనున్నారు. గురువారం సాయంత్రం వరకు ప్రొద్దుటూరు, షాపాడు మండలాల్లో వైసీపీ తరఫున ప్రచారంలో పాల్గొన్న ఆయన.. రాత్రి పులివెందులకు చేరుకున్నారు. అయితే, తెల్లవారుజామున ఆయన పీఏ కృష్ణారెడ్డి వచ్చి చూసేసరికి వివేకా రక్తపు మడుగులో ఉన్నట్లు గుర్తించారు. పడకగది, బాత్రూమ్‌లో రక్తపు మడుగులో వివేకానందరెడ్డి మృతి చెంది ఉండటాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పవన్ సీఎం కావాలి

ఈ సందర్భంగా మీడియాతో మాయావతి మాట్లాడారు. ఏపీ ప్రజలు మార్పు కోరకుంటున్నారని.. కొత్త ప్రభుత్వం రావాలనుకుంటున్నారన్నారు. ఏపీ, తెలంగాణలో జనసేన, మిగిలిన వాపక్షాలతో కలిసి పోటీ చేస్తామన్నారు. సీట్ల పంపకంపై ఎలాంటి విభేదాలు లేవన్నారు. ఏప్రిల్ 3, 4 తేదీలలో జరిగే బహిరంగ సభలలో పాల్గొంటున్నట్లు ప్రకటించారు. దేశంలో మిగిలిన పక్షాల కంటే తమ పక్షమే చాలా ముందున్నదని మాయావతి తెలిపారు.

## న్యూజిలాండ్‌లో మసీదుల్లో కాల్పుల కలకలం

తెలుస్తోంది. మసీదులో చాలా మృతదేహాలు పడి ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దాడి సమయంలో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు సభ్యులు కూడా మసీదు సమీపంలోనే ఉన్నారు. అయితే అదృష్టవశాత్తు వారంతా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన జరిగిన కొద్ది క్షణాలకే లిన్‌వుడ్ మసీదులో మరో ఆగంతుకుడు కాల్పులు జరిపాడు. ఒంటినిండా ఆయుధాలతో ఉన్న ఓ వ్యక్తి మసీదులోకి చొరబడి కాల్పులకు తెగబడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ కాల్పుల్లో 49 మంది మృతిచెందినట్లు న్యూజిలాండ్ ప్రధాని జెసిందా ఆర్డెర్న్ వెల్లడించారు. కాగా ఇది ప్రణాళిక ప్రకారం చేసిన ఉగ్రదాడేనని ఆమె పేర్కొన్నారు.

పోలీసుల అదుపులో నలుగురు..

మరోవైపు ఘటనలో నలుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఓ మహిళ కూడా ఉంది. కాల్పులు జరిపిన అనంతరం దుండగుడు ఘటనా స్థలంలో చాలా సేపు ఉన్నట్లు తెలుస్తోంది. అల్ నూర్ మసీదు వద్ద కాల్పులకు తెగబడ్డ దుండగుడు దాడినంతా ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు న్యూజిలాండ్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. మొత్తం 17 నిమిషాల పాటు ఈ లైవ్ స్ట్రీమింగ్ జరిగినట్లు తెలిపాయి. ఆ వీడియో ప్రకారం దుండగుడు ఆస్ట్రేలియాకు చెందిన బ్రెంటన్ టారెంట్‌గా తెలుస్తోంది. కారులో వచ్చిన దుండగుడు అల్ నూర్ మసీదుకు దగ్గరగా వాహనాన్ని నిలిపాడు. ఆ తర్వాత మసీదులోకి చొరబడి కాల్పులకు పాల్పడ్డాడు. అయితే ఈ లైవ్‌స్ట్రీమ్ వీడియోను షేర్ చేయరాదంటూ న్యూజిలాండ్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘటనపై న్యూజిలాండ్ ప్రధాని జెసిందా ఆర్డెర్న్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ చీకటి రోజుల్లో ఇది ఒకటని, హింసకు తీవ్రమైన రూపమని ఆమె పేర్కొన్నారు. ఘటన నేపథ్యంలో ఆమె వెల్లింగ్టన్ బయల్దేరారు.



*ఆమదాలవలస తమ్మయ్య పేటలో కోట.గోవింద సోదరులు మరియు వారి అనుసరులు వైస్సార్సీపీ పార్టీ లో చేరిన సందర్భంగా మరియు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు డా..కిల్లి.కృపారాణి, మాజీమంత్రి,నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని.సీతారాం,నియోజకవర్గ జడ్పీటీసీలు,ఎంపీలు,ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు క్రియాశీలక కార్యకర్తలు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.*

# వాతావరణాన్ని పరిరక్షించండి భవిష్యత్తు తరాలను జీవించనీయండి

## విజయవంతంగా గ్లోబల్ క్లైమేట్ స్ట్రైక్




విశాఖపట్నం: వాతావరణాన్ని పరిరక్షించండి భవిష్యత్తు తరాలు జీవించనీయండని విద్యార్థులు నినదించారు. మార్చి 15వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులు గ్లోబల్ క్లైమేట్ స్ట్రైక్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయలక్ష్మి మిత్ర బృందం నేతృత్వంలో మర్రిపాలెంలో శివశివాని స్కూల్ ప్రిన్సిపాల్ నీరజ్ కుమార్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు వాతావరణ పరిరక్షణ కోసం విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యక్రమం నిర్వాహకులు మున్నంగి విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వాతావరణం వేడెక్కిపోతోందన్నారు. మన వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతం భయానకంగా పెరిగి పోతోందన్నారు. ఈ రోజు వాతావరణంలో 412.04 పార్ట్స్ పెర్ మిలియన్‌కు చేరుకుందన్నారు. అంతేకాక ఆక్సిజన్ శాతం సైతం తగ్గి పోతోందన్నారు.

ప్రస్తుతం 20.95 ఉందన్నారు. ఇటువంటి పరిస్థితిలో భవిష్యత్తు తరాలు జీవించడం చాలా కష్టంగా మారిందన్నారు. గాలీ, నీరూ, ఆహారం అన్నీ విషతుల్య రసాయనాలతో నిండిపోయాయని దీనిని దృష్టిలోనికి తీసుకుని మేము పీల్చే గాలిని విషరసాయనాలు లేకుండా ఆరోగ్యంగా ఉంచండి. మేము తాగే నీరు ఆరోగ్య కరంగా ఉంచండి. మేము తినె ఆహారం విషతుల్య రసాయనాలతో కాకుండా ప్రకృతి ఆధారంగా పండించండి. ప్రకృతి వనరులను కాపాడండి అని విద్యార్థులు కోరుతున్నారని, దీనిని దృష్టిలోనికి తీసుకుని విశాఖ మహా నగరంలోని విద్యార్థులను చైతన్య పరిచేందుకు ఆ విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని తమ మిత్ర బృందం నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా శివశివాని విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించండి, మా తరాన్నీ, మా తర్వాత తరాలనూ జీవించనీయండి. అడవులను కాపాడండి. పక్షులు గూళ్ళు పెట్టే, పక్షులకు ఆహారాన్నిచ్చే చెట్లను పెంచండి. కొండల ఆరోగ్యంగా పెరగనీయండి, మైదాన ప్రాంతాల్లో పంటలు పండనీయండి. నదులూ, వాగులూ, చెరువులూ, మడా అడవులు, చిత్తడి నేలలను కాపాడండి. జీవావరణాన్ని పరిరక్షించండి. వాతావరణం వేడెక్కనీయకండి, జీవావరణాన్ని జీవించనీయండి. సమస్త జీవులతో భూగోళాన్ని సజీవంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నినదించారు.

ఈ కార్యక్రమంలో శివశివాని విద్యా సంస్థ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రీతీ సంపతి, హెడ్ మిస్ట్రెస్ రోజీ దత్తా అలాగే విజయలక్ష్మి మిత్ర బృందం ప్రతినిదులు కె. తులసీ రెడ్డి, పి. సునీతా రెడ్డి, బి. శ్రీదేవి, కుసుమ, పూర్నిమ కుచ్చర్లపాటి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# బడుగు బలహీన వర్గాల రాజ్యం రాబోతోంది



డాబాగార్డెన్స్: స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో రాజకీయ పార్టీలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలు తున్నాయని , కానీ దళిత బడుగు బలహీన వర్గాల కు ఇప్పటికీ ఎన్నో రకాలుగా అవమానాలు అన్యాయం జరుగుతూనే ఉం దని, తమ బి ఎస్ పి ఇతర నిమ్న కులాలకు చెందిన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో త్వరలోనే నూతన శకం ప్రారంభం అయ్యి, రాజ్యాధికారం చేజిక్కించుకుంటున్నామని బడుగు బలహీనవర్గాల నేత పాల్తేటి పెంటారావు పేర్కొన్నారు. శుక్రవారం కాన్సిరాం జయంతిని పురస్కరించుకొని నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో పెంటారావు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాలు అందరూ ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. దళిత నేత చింతాడ సూర్యం మాట్లాడుతూ అధికారం సాధించే దిశగా దళిత బడుగు బలహీన వర్గాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జన చైతన్య మండలి సభ్యుడు పెడమట్ల తాతాజీ తన చైతన్య గానంతో పూలే, అంబేద్కర్, జగజ్జీవన్ రావ్, కాన్షీరామ్, పెరియార్ రామస్వామి, సాహూ మహారాజ్ తదితరుల చైతన్య గీతాలను ఆలపించి ఆహుతులను అలరించారు. జాన్ విక్టర్ మాట్లాడుతూ దళితులపై దాడులను అరికట్టలన్నారు. రాజకీయ పార్టీలు దళిత బడుగు బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించు కుంటున్నారని, సరైన న్యాయం చెయ్యటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు దాలి రాజు, నాగమణి, అప్పారావు, కే. రామారావు, బోణి కృష్ణ, నరసింగరావు, శ్రీనివాస్, సుబ్బలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం నేషనల్ ఉమెన్ పార్టీ స్థాపన




డాబాగార్డెన్స్: ప్రతి పురుషుని విజయంలో మహిళ పాత్ర ఎంతో ఉంటుందని, అటువంటి మహిళకు నేటి సమాజంలో ఎన్నో రకాలుగా అవమానాలు, అన్యాయాలు జరుగుతుండటం పట్ల తాము స్పందించి మహిళా సాధికారత కోసం నేషనల్ ఉమెన్ పార్టీను స్థాపించామని, పార్టీ చైర్ పర్సన్ డాక్టర్. శ్వేత శెట్టి పేర్కొన్నారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్వేత శెట్టి మాట్లాడుతూ తమ పార్టీ ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించి అభివృద్ధి పరుస్తామన్నారు. మహిళా కోర్టుల ద్వారా త్వరితగతిన న్యాయం వచ్చేటట్లు చేస్తామన్నారు. ఉద్యోగ నియామకాల్లో మహిళలకు తగిన రిజర్వేషన్ శాతాన్ని కల్పిస్తామన్నారు. నేటి సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై తమ పార్టీ దీటుగా స్పందిస్తుంది అన్నారు. బాలికలకు కేజీ టూ పీజీ విద్యను ఉచితంగా అందిస్తామన్నారు. మహిళలకు అన్ని రకాలుగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు మరియా, సత్య, శశి రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా డిగ్రీ పరీక్షలు



అరకులోయ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పరీక్షలు మొదలై రెండో రోజు ప్రశాంతంగా జరుగుతున్నాయి.

దండ కారణ్య డిగ్రీ కళాశాల నుండి ఈ ప్రభుత్వ కళాశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

సమయం తక్కువ కావడంతో విద్యార్థులు అధిక సమయం కేటాయించాలని అంటున్నారు.

# సింహగిరిపై మే17 న శ్రీ సీతారాముల వార్షిక కళ్యాణం

సింహాచలం :శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుబంధ దేవాలయం కొండపైన గంగధార వద్ద గల శ్రీ సీతారామస్వామి వారి ఆలయంలో నేటి నుండి శ్రీ సీతారామస్వామి వార్ల వార్షిక కళ్యాణమహోత్సవము ఈ నెల 20 వరకు అంగరంగవైభవంగా జరగనుంది . వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా పాల్గుణ శుద్ధ ఏకాదశి ఆదివారము సాయంత్రం 6 గం.లకు కళ్యాణ మహోత్సవం ప్రారంభమై అత్యంతవైభవంగా జరగనుంది. కావున సింహాచలం చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు. భక్తులు యావన్మందీ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారాముల తీర్థప్రసాదములు స్వీకరించి వారి అనుగ్రహం పొందవల్సిందిగా దేవస్థాన ఈ ఓ కె .రామచంద్ర మోహన్ కోరారు .

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి : లేళ్ల



గాజువాక :ఈనెల 17 వ తేదిన విశాఖనగరంలో టిడిపి పార్టీ భారీ భహిరంగ సభను నిర్వహిస్తున్నారని భహిరంగ సభకు గాజువాక నియోజక వర్గంలో ఉన్న ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి సీనియర్ నాయకుడు 58 వ వార్డు మాజీ కార్పొరేటర్ లేళ్ల కొటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం గాజువాక వికాస్ నగర్ శ్రీ బాలగౌరి కళ్యాణమండపంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా లేళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చేనెల 11 వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం ప్రచారపర్వంలో భాగంగా ఈనెల 17 వ తేదిన శ్రీకాకుళం ,విశాఖనగరంలో భారీ భహిరంగ సభలను ఏర్పాటు చేయటం జరిగిందని ఆ సభలకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని పేర్కొన్నారు.గాజువాక నియోజకవర్గం నుండి భారీసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వర్గ బేధాలు లేకుండా టిడిపి అభిమానులందరూ ఒక తాటిపైకి వచ్చి రాష్ట్రంలో టిడిపికి పట్టంగట్టాలని,అందరి లక్ష్యం చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేయడమేనని అన్నారు.రాష్ట్రం అబివృద్ధి చెందాలంటే మల్లి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సినియర్ నాయకులు దొడ్డి రమణ,పాండ్రంగి.జయరాజునాయుడు,సీతారం,ప్రభావతి ,మంత్రి మంజుల ,బచ్చల.త్రిముర్తులు తదితరులు పాల్గున్నారు .

# తెలుగు తమ్ముళ్లు హర్షం



అచ్యుతాపురం : యలమంచిలి అసెంబ్లీ సీటు పంచకర్ల రమేష్ బాబుకు ,అనకాపల్లి పార్లమెంటు సీటు ఆడారి ఆనంద్ కుమార్ కు కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ పంచకర్ల ,ఆనంద్ కుమార్ తో కలిసి శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ బైక్ ర్యాలీలో ఎంపీపీ రాజన రమేష్ కుమార్ ,వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు ,టిడిపి నాయకులు మేరుగు బాపునాయుడు ,కూండ్రపు వెంకునాయుడు ,కూనిశెట్టి రమణ ,వాసుపల్లి అప్పారావు ,ఉమ్మడి జగన్ తో పాటు నాలుగు మండలాల టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .



*ఆంధ్ర విశ్వవిద్యాలయం అవుట్ గేట్ నందు మాజీ పార్లమెంట్ సభ్యులు వైయస్ వివేకానంద రెడ్డి ఆకస్మిక ఆకస్మిక మృతికి నివాళులు జరిగింది విద్యార్థులు పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షుడు రాజు గౌడ్, ఎన్ఎస్యుఐ ఏపీ యూనివర్సిటీస్ కన్వీనర్ అబ్రహం సుమంత్, ఉత్తరాంధ్ర బీసీ నాయకు లు యుపిఎస్ నాయుడు , యువజన నాయకుడు శివకుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.*

# వై ఎస్ వివేకానందకు ఘన నివాళి



గాజువాక : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు ,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిన్నాన్న మాజీ ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి అన్నారు..గాజువాక వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన వైఎస్ వివేకానంద రెడ్డి సంతాపసభలో ఆయన పాల్గొన్నారు.తొలుత వైఎస్ వివేకానంద రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి చేసిన సేవలను నేతలు కొనియాడారు .ఆయన లేని లోటు వైసీపీకి తీరినిదని అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు లేరని ,గాజువాకలో ఉన్న ప్రతి వైఎస్సార్ అభిమాని కార్యకర్తలు ఎంతో దిగ్భ్రాంతికి గురయ్యారని అన్నారు .ఈ కార్యక్రమంలో మళ్ల బాపునాయుడు ,ఉరుకుటి అప్పారావు ,రెడ్డి జగన్నాధం ,పల్లా చిన్నతల్లి ,యువశ్రీ , పిట్టా రెడ్డి ,గంగాబాయి ,పెదిరెడ్ల ఈశ్వరరావు ,రాజాన రామారావు తదితరులు పాల్గొన్నారు .

# ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటాం....

**- నియోజకవర్గం అబివృద్ధి , ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేశాను ...**

**- ఎన్నికల ప్రచారంలో ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు ...**



కంచరపాలెం : తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ముస్లిం మైనారిటీలకు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి వారికి అండగ నిలుస్తామని బిజేపి ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది మస్జిద్ వీధి లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ గడచిన ఐదు ఏళ్లలో నియోజకవర్గం పరిది లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు . అదే విదంగా ఇల్లు లేని నిరు పేదలకు ఇల్లు కల్పించమని , ఎప్పటికప్పు ప్రజల సమస్యలు తెలుసుకుంటు సమస్యల పరిష్కార దిశగా చర్యలు చెప్పటడం జరిగిందని వివరించారు .

రానున్న ఎన్నికల్లో కేంద్రంలో , రాష్ట్రంలో బిజేపి కి ఓటు వేసి గెలిపించాలని ఈసందర్భంగా ఆయన కోరారు .కార్యక్రమంలో బిజేపి వార్డు అద్యక్షురాలు బారతి , వార్డు నాయకుడు కాళ్ళ ఆదిబాబు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గున్నారు .

# మైనార్టీలను సరైన గుర్తింపు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో తెదేపాకు ఓటమి తప్పదు....

ములగాడ: పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ కొంతమేరకు ఉన్న కొంతమంది ముఖ్యమైన నాయకులను మైనార్టీలకు గుర్తింపు లేదని విషయంపై అసమ్మతి సెగలు రేకెత్తుతున్నాయి పశ్చిమ లో ఉన్న అన్ని వార్డుల్లో అక్కడక్కడ అతి అనుభవం కలిగిన మరియు తెలుగుదేశం పార్టీ పుట్టినప్పుడు నుంచి నేటి వరకు పార్టీ జెండాను ను మూసి పార్టీని వీడకుండా కట్టుబడి ఉన్న నాయకులు ఈ నియోజకవర్గంలో లేకపోలేదు ఇదే తోవలో 47 వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

ఎస్.కె మీరా నీ ఉదాహరణగా చెప్పుకోవచ్చు ఈయన మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి శిరస్సు వంచి పని చేసిన ఘనత ఈయనకు ఒక్కడికే దక్కింది మైనార్టీ విభాగం లో తన సొంత ఖర్చులతో కార్యకర్తలను ఒక దాటిపై యి నడిపించి పార్టీ జెండాను రెపరెపలాడించిన ఇటువంటి నాయకులకు గుర్తింపు లేదంటూ వాపోతున్నారు మైనార్టీలకు సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో రానున్న ఎన్నికల్లో ఎస్ కె మీరా రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి ఇలాగే జరిగితే మైనార్టీ ఓట్ల అన్ని గణబాబుకి అనుకూలంగా ఉండవు అన్న వాదనలు వినబడుతున్నాయి మైనార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న నేటికి కూడా పార్టీని వీడకుండా తన అభిమానాన్ని తనలోనే ఉంచుకుంటూ అంతర్మధనం చెందుతున్న మీరా కు పార్టీలో గుర్తింపు లేకపోవడంతో నియోజకవర్గంలో పలువురు గుసగుసలాడుకుంటున్నారు ఆయనకు ప్రతిపక్ష నుంచి పిలుపు లు వస్తున్న తృణప్రాయంగా వద్దంటూ వెనక్కు తగ్గిన వ్యక్తి ఒక్క మీరా అలగని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నేటికీ తెలుగుదేశం పార్టీని వీడకుండా తన ఇంటిని కూడా పసుపు మయం చేసి పార్టీ పై ఉన్న అభిమానాన్ని చాటు కోవడం హర్షించ దగ్గ విషయం ఈ కోణంలో చాలామంది ఉన్నత స్థాయి నాయకులు పాలకుల దగ్గర నుంచి సరి అయిన ఆదరణ లేదని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలకు కూడా కన్నీరు మున్నీరవుతున్నారు అదేకాకుండా నిన్నకాక మొన్న వచ్చిన తెలుగుదేశం లోపనిచేస్తున్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తూ అనుభవం కలిగిన తెలుగుదేశం పార్టీ అభిమానులను దూరం చేసుకుంటూ పశ్చిమ లో గెలుపు కోసం గణబాబు వీరికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఇలాగే జరిగితే ఓట్ల విషయంలో కొన్ని మార్పులు జరిగి అది ఓటమికి దరి చూస్తుందని కొందరు భావిస్తున్నారు ఇది ఇలాగే కొనసాగితే గణబాబుకు ఓటమి చవి చూడాల్సి వస్తుందని అలా జరగకుండా ఉండాలంటే గణ బాబు వీరందరిని ఒక వేదిక మీదకు తీసుకొనివచ్చి మంతనాల జరపకపోతే ఓటమికి చివరి అంచులో ఉండటం ఖాయమని పలువురి వాదన?.?.

# ఐలాండ్ నెం.5 అవినీతిపై మద్రాస హైకోర్టులో కేసు దాఖలు

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వం పర్యాటకశాఖ వారు యానాం గౌతమీ గోదావరి మద్యలో గల ఐలాండ్ నెం.5 అని పిలువబడే ఇసుక తిప్పపై పర్యాటక అభివృద్ధి పేరుతో సుమారుగా 5 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగ పరిచారని ఈపర్యాటక అభివృద్ధి పై జరుగుతున్న అవినీతిపై నుంకర స్వామి నాయుడు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర కార్తీక్ మద్రాసు హైకోర్టులో అవినీతి నిర్మూలనా చట్టం 1988 ప్రకారం సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసు ది.22.02.2019 తారీఖున కేసు నెం.సి.ఆర్.ఎల్.ఒ.పి,5087/19 మద్రాసు హైకోర్టులో కేసు దాఖలు చేయగా, మార్చి 11 తారీఖున పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈకేసు పై వివరణ ఇవ్వమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జయచంద్రన్ ఆదేశించడం జరిగినది. ఈ విషయమై పుదుచ్చేరి ప్రభుత్వ న్యాయవాది గడువు కోరగా ది.19.03.2018కి వాయిదా వేయడం జరిగిందని సుంకర స్వామినాయుడు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర కార్తీక్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పొల్లాచిలో దారుణం

తమిళనాడులోని పొల్లాచిలో అమాయక మహిళలను మభ్యపెట్టి లోబరుచుకొని, వారితో అశ్లీల చిత్రాలు తీస్తూ, బ్లాక్‌మెయిల్ చేస్తున్న దారుణం దిగ్భ్రాంతికరంగా ఉన్నది. ఒక కళాశాల విద్యార్థినితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం పెంచుకున్న ముఠా ఆమెను మంచి మాటలు చెప్పి కారులో ఎక్కించుకొని వివస్త్రను చేసి, వీడియో తీసింది. ఆ వీడియో చిత్రాలను బయటపెడుతామని బ్లాక్‌మెయిల్ చేస్తూ ఆమెనుంచి డబ్బు గుంజడంతో పాటు, అత్యాచారాలకు పాల్పడటం కొంతకాలం సాగింది. ఆమె ఇక భరించలేక తమ కుటుంబసభ్యులకు తెలుపడంతో ఆమె సోదరుడు దుండగులకు దేహశుద్ధి చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తీగ లాగితే డొంకంతా కదిలినట్టు - ఒక యువతి ఫిర్యాదు చేయడంతో, ఇదేరీతిలో యాభై నుంచి వంద మంది వరకు మహిళలు అత్యాచారాలకు గురైనట్టు వెల్లడైంది. దాదాపు ఏడేండ్లుగా ఈ దారుణ కృత్యాలు సాగిస్తున్నట్టు ముఠా సభ్యులు తెలిపారు. వీరి సెల్‌ఫోన్స్‌లో మరికొందరు యువతులపై సాగించిన అత్యాచారాలు ఉన్నట్టు వెల్లడైంది. ఈ దారుణం బయటపడిన తర్వాత పోలీసులు దర్యాప్తు జరుపుతున్న తీరు, ప్రభుత్వ ఉపేక్షిస్తున్న ట్టు విమర్శలకు గురైంది. ఈ ముఠాలో ఒక అన్నాడీఎంకే కార్యకర్త కూడా ఉన్నాడు. దీంతో రాజకీయపక్షాలు రంగంలోకి దిగాయి. మరోవైపు విద్యార్థుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. ఫేస్‌బుక్ ద్వారా పరిచయాలు పెంచుకొని ప్రేమలో పడటం, పెండ్లిళ్లకు సిద్ధపడటం ఈ మధ్య తరచూ కనిపిస్తున్నది. ఇట్లా మోసపోయిన వారిలో మగవారూ ఉన్నారు. పొల్లాచి అత్యాచారాల ఉదంతం అత్యంత దారుణమైందనేది కనబడుతూనే ఉన్నది. కానీ ఈ ఘోరాల పట్ల జాతీ యమీడియా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బహిరంగ విమర్శలు వస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి మిత్రపక్షం అధికారంలో ఉండటం వల్లనే జాతీయ మీడియా స్పందించలేదనే అభిప్రాయానికి తావేర్పడుతున్నది. పొల్లాచి మారుమూల ప్రాంతం. కనీసం రాష్ట్ర రాజధాని కూడా కాదు. దీంతో పట్టించుకున్నవారు లేరు. సమాజం చాలా మెతకగా స్పందించింది. విద్యార్థిలోకం ముందుకువచ్చి ఆందోళనలకు దిగడంతో రాజకీయపార్టీల్లో చలనం కనిపిస్తున్నది. ముక్కుమొహం తెలువ ని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం, కలిసి తిరుగడం ప్రమాదకరమని యువత గ్రహించాలె. కొన్ని ముఠాలు వలపన్ని అత్యాచారాలు జరిపినప్పుడు, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నప్పుడు యువతులు ధైర్యంగా కుటుంబసభ్యులకు ఈ విషయం తెలుపాలె. కుటుంబసభ్యులు కూడా ధైర్యంగా వ్యవహరించాలె. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు ఈ విషయంలో యువతను చైతన్యపరుచాలె. పొల్లాచి కేసులో పోలీసులు మొదట దుండగులను కనీసం కస్టడీలోకి కూడా తీసుకోలేదని ఆరోపణలున్నాయి. బాధిత మహిళల పేర్ల ను బయటపెట్టకూడదు. కానీ పోలీసులు ఆమె పేరు, కళాశాల, నివాస ప్రాంతాన్ని బయటపెట్టా రు. ప్రభుత్వ జీవో కూడా వివరాలను పేర్కొన్న ది. బాధితురాలి పేరు బయటపడటం, ఇదొక పెద్ద ఆందోళనగా మారడంతో, మిగతా బాధితు లు ఫిర్యాదు చేయడానికి ముందుకురావడం లేదు. ఈ ముఠా మాయలో పడిన మహిళల్లో విద్యార్థులే కాదు, అధ్యాపకులు, ఇతర ఉద్యోగినులు కూడా ఉండటం ఆశ్చర్యకరం. మహిళలపై సాగుతున్న అత్యాచారాలు చాలావరకు బయట కు రావు. సమాజం హీనంగా చూస్తుందనే బాధ తో మహిళలు బయటికి చెప్పుకోరు. ఈ ముఠా మూలంగా అనేకమంది మోసపోయినట్టు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించిన కొన్ని వీడియోలు కూడా దుండగుల సెల్‌ఫోన్స్ నుంచి పోలీసులకు లభించినట్టు వెల్లడైంది. అయినా బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం లేదు. అన్యాయాలు, అక్రమాలు జరిగినప్పుడు వాటిపట్ల మనుషుల్లో ఆగ్రహం, ఆవేదన వ్యక్తం కావ డం సహజం. మానవతా హృదయం ఉంటే బాధితులు నా వాళ్ళా, పరాయిలా అనేది చూసుకొని పక్షపాతంతో వ్యవహరించరు. కానీ రాజకీయపార్టీలు, మీడియా కంటతడి పెట్టడానికి కూడా కొన్ని లెక్కలుంటాయనడానికి ఈ పొల్లాచి కేసు తాజా ఉదాహరణ. ఢిల్లీలో ఒక జాతీయపార్టీ అధికారంలో ఉన్నప్పుడు అత్యాచారాల పట్ల మీడియాలో భారీగానే చోటు దొరికింది. అత్యాచారాలు రాజకీయ అస్త్రాల య్యాయి. స్వచ్ఛంద సంస్థలు ఉద్యమాలతో ఉగ్రరూతలూగాయి. అధికారం ఉన్న పార్టీ ఓడిపోయి, ప్రభుత్వం మారడంతో మీడియా ఇక ఆ వైపు చూడటం లేదు. పొల్లాచి అత్యాచారాల ఉదంతం అత్యంత దారుణమైందనేది కనబడుతూనే ఉన్నది. కానీ ఈ ఘోరాల పట్ల జాతీ యమీడియా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బహిరంగ విమర్శలు వస్తున్నాయి.

## మసూద్ అజార్‌కు షాక్

## ఆస్తులను జప్తు చేసేందుకు సిద్ధమైన ఫ్రాన్స్



పారిస్: జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజార్ ఆస్తులను జప్తు చేసే దిశగా ఫ్రాన్స్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందుకు సంబంధింది శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఫ్రాన్స్‌లోని ఆర్థిక, ఇంటీరియర్, విదేశీ మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఈ ప్రకటనను విడుదల చేశాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వ్యక్తిగా మసూద్ అజార్‌ను అభివర్ణిస్తూ అతడికి సంబధించిన ఆస్తులను గుర్తించి వాటిని జప్తు చేయాలని ఫ్రాన్స్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపింది. ఉగ్రవాదాన్ని ఫ్రాన్స్ తేలిగ్గా తీసుకోదని, ఉగ్ర కార్యకలాపాలు సాగించే వాళ్లకు గట్టిగా బుద్ధి చెబుతుందని ఫ్రాన్స్ పేర్కొంది.

భారత్‌లో 14 ఫిబ్రవరి 2019న భయంకరమైన దాడి చోటు చేసుకుంది. ఈ ఘటనలో 40 మంది భారత భద్రతా దళాలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ముమ్మాటికి జైషే మహమ్మద్ సంస్థే కారణమని, ఈ సంస్థ వల్ల ప్రమాదముందని ప్రపంచ దేశాలు విశ్వసిస్తున్నాయి. జైషే సంస్థ ఉగ్రవాదానికి చెందిన సంస్థగా ఐరాస 2001లోనే గుర్తించింది. దీన్నే ఫ్రాన్స్ అనుసరిస్తోంది అని ఫ్రాన్స్ ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలిపింది.

పుల్వామా ఆత్మాహుతి దాడికి పాల్పడింది తామేనంటూ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రకటించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జైషే అధినేత మసూద్ అజార్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించాలని ఫ్రాన్స్, బ్రిటన్, అమెరికాలు ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో ఫిబ్రవరి 27న ప్రతిపాదించాయి. శాశ్వత సభ్యదేశాలు చేసిన తీర్మానంపై భద్రతా మండలి ఆంక్షల కమిటీ 10 రోజులు గడువు విధించింది. దీనిపై రెండు చర్చ జరగ్గా చివరి నిమిషంలో చైనా అడ్డు చెప్పింది. మసూద్ విషయంలో విచారణ జరపడానికి తమకు మరింత సమయం కావాలని కోరింది.

## కుంబ్లే దృష్టిలో 4 ఎవరంటే?

### మిడిలార్డర్ ఆశావహులకు మరిన్ని అవకాశాలిస్తే బాగుండేది



హైదరాబాద్: ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఓటమి ప్రపంచకప్‌లో కోహ్లీసేన ప్రదర్శనపై ప్రభావం చూపదని టీమిండియా మాజీ సారథి, కోచ్ అనిల్ కుంబ్లే అన్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లతో పోలిస్తే మెగా టోర్నీ పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు. ఒక జట్టు జోరందుకొనేందుకు ప్రస్తుత ఫార్మాట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఉన్నాయని వెల్లడించారు. ఆసీస్‌తో ముగిసిన సిరీస్‌లో మిడిలార్డర్ ఆశావహులకు మరిన్ని అవకాశాలు ఇస్తే బాగుండేదని కుంబ్లే పేర్కొన్నారు.

రెండు మూడేళ్లుగా టీమిండియా విజయాలను పరిశీలిస్తే వాటిలో ఎక్కువగా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ నిలకడగా రాణించారు. 50 ఓవర్ల మ్యాచ్‌ల్లో టాప్-3 కచ్చితంగా బాగా ఆడాల్సిందే. మరి వారు ఆడకపోతే పరిస్థితి ఏంటి? అందుకే ఇప్పుడు మిడిలార్డర్‌పై చర్చ జరుగుతోంది. నా వరకైతే ఎంఎస్ ధోనీ నాలుగో స్థానంలో ఆడాలి. 5, 6, 7 గురించే ఆలోచించాలి. ఇక ఎంఎస్ ధోనీని మినహాయిస్తే 4, 5, 6 స్థానాల్లో ఎవరాడాలన్నది పరిశీలించాలి. అందుకోసమే జట్టులో విపరీతమైన మార్పులు చేశారనిపిస్తోంది అని కుంబ్లే అన్నారు.

ఐపీఎల్‌లో ఒక జట్టులో 25-30 మంది ఆటగాళ్లు ఉంటారు. ఒకటిరెండు మ్యాచ్‌ల్లో తుది జట్టులో ఉన్నవారు రాణించకపోతే మార్పులు చేస్తారు. కానీ ప్రపంచకప్ జట్టులో 15 మందే ఉంటారు. వారి ప్రదర్శన బాగాలేకపోతే పరిస్థితి ఏంటన్న ఉద్దేశంతో ఆసీస్ సిరీస్‌లో ఎక్కువ మందిని పరిశీలించి ఉంటారు. అయితే మిడిలార్డర్ ఆశావహులకు మరిన్ని అవకాశాలిస్తే బాగుండేది. కేఎల్ రాహుల్ ఒక మ్యాచే ఆడాడు. అంబటి రాయుడికి కొన్ని అవకాశాలే ఇచ్చారు. విజయ్ శంకర్ పర్వాలేదనిపించాడు. దినేశ్‌కార్తీక్, మనీశ్‌పాండే వైపు అసలు చూడనే లేదు. కేవలం ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే ఐదు మ్యాచ్‌లు ఆడారని అనిపిస్తోంది అని అనిల్ కుంబ్లే వెల్లడించారు.

## సిక్స్‌తో మొదలుపెట్టిన యువరాజ్

ముంబయి: క్రికెట్‌లో ఐపీఎల్‌కి ఉన్నంత క్రేజ్ మరే ఇతర ఈవెంట్‌లకు లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న ఐపీఎల్ కోసం యావత్ క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ బ్యాట్స్‌మన్, సిక్సర్ల రారాజు యువరాజ్‌సింగ్ ఇప్పటికే ప్రాక్టీస్ మొదలెట్టాడు. ఈ సందర్భంగా ప్రాక్టీస్‌సెషన్‌లో తానెదుర్కొన్న మొదటి బంతినే సిక్సుగా మలిచి తన సత్తా చాటాడు యూవీ. ఈ సీజన్‌లో ఎలాగైనా రాణించాలనే పట్టుదలతో కనిపిస్తున్నాడు. ఐపీఎల్ మొదటి వేలంలో ఏ జట్టూ యూవీని తీసుకోలేదు. రెండో వేలంలోనూ ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో ఆఖరికి ముంబయి ఇండియన్స్ యాజమాన్యం రెండు కోట్ల ధరకు తీసుకుంది. దీంతో యూవీ ఎలాగైనా జట్టు యాజమాన్యం నమ్మకాన్ని నిలబెట్టాలని ప్రాక్టీస్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ మేరకు యూవీ ప్రాక్టీస్ సెషన్‌లో కొట్టిన సిక్స్ వీడియోను ముంబయి ఇండియన్స్ ట్విటర్‌లో షేర్ చేసింది. దీంతో యూవీ అభిమానులు ఎంతో సంతోషిస్తున్నారు. వన్డేల్లో 304 మ్యాచులు, టెస్టుల్లో 40 మ్యాచులు ఆడిన యూవీ ముంబయి ఇండియన్స్‌కు ఎంతో విలువైన ఆటగాడు. తన అనుభవం రీత్యా ఈ సారి జట్టుని ముందుండి నడిపిస్తాడని యాజమాన్యం భావిస్తోంది.

ఇప్పటికే మూడుసార్లు టైటిల్ నెగ్గిన ముంబయి ఇండియన్స్ మరోసారి ట్రోఫీ కైవసం చేసుకోవాలని తహతహలాడుతోంది. కాగా మార్చి 23న ప్రారంభంకానున్న ఈ మెగా ఈవెంట్‌లో చెన్నైసూపర్‌కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్ల మధ్య చెన్నైలోని చిదంబరం స్టేడియంలో మొదటి మ్యాచ్ జరగనుంది. ఆపై మరుసటి రోజే ముంబయి ఇండియన్స్, దిల్లీ క్యాపిటల్స్ మధ్య ముంబయిలోని వాంఖడే స్టేడియంలో రెండో మ్యాచ్ జరగనుంది.

## సమయం (కవి సమయం)

### సద్గురువు అనుగ్రహము

అధ్యాత్మిక జీవితములో
సంపూర్ణ విజయం సాధించుటకు
మహిమాన్వితుడైన
సద్గురువు ఆవశ్యకత మెండు
సద్గురువు పరిపూర్ణ
కరుణా కటాక్షముల వల్లనే
అన్ని సిద్ధుల కంటే
సద్గురువు అనుగ్రహము
బహు శక్తి వంతం
సమస్త వేద,శాస్త్ర,
పురాణేతిహాసాలను పఠించిననూ
యమ నియమాదులతో
అష్టాంగ యోగం చేసిననూ
సద్గురువు అనుగ్రహం
ముందు నిలువజాలవు
పామరులను పండితులుగా
భిక్షగాడిని కోటీశ్వరునిగా
జీవితాలను క్షణములలో
సంస్కరించి ఆనందమయం
చేయగలిగేది కేవలం
సద్గురువు అనుగ్రహము మాత్రమే

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఫా॥శుక్ల ; తిథి : దశమి రా.7.15; పునర్వసు రా.10.25; ఉ.వ.11.01ల 12.32; రా.తె.వ.5.55ల

శనివారం 16-03-2019

**మేషం** : వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. **వృషభం** : వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి. **మిధునం** : ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహ మాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం. **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాల యాలను దర్శిస్తారు. **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగా నైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచన లున్నాయి. **కన్య:** ఆస్తి వ్యవ హారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగి స్తుంది. **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవ హారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యా వసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసి రాగలదు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణా మాలుంటాయి. **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యా ర్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. **ధనుస్సు:** స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగు తాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. నూతన పెట్టుబడులు, టెండర్లు అనుకూలిస్తాయి. **మకరం:** విద్యార్థులు నిరంతర కృషివల్ల అభివృద్ధి పొందుతారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి సోదరులతో ఒక అవ గాహనకు వస్తారు. వృత్తుల వారికి, ఏజెంట్లు, బ్రోకర్ల శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు అనుకూలిస్తాయి.

## సంకీర్తన

## ఆత్మ సాక్షాత్కారం...



కర్మమార్గంలో-ఏదో ఒక కర్మయందు మనసు ను లగ్నం చెయ్యడంవల్ల మనసు నిలిచిపోతుంది. భక్తిమార్గంలో మనసుని సర్వదా ఇష్టదైవం మీదికి పోనిచ్చి, ఆ ప్రార్థన పూజ సేవలలో మనసుని వుంచడంవల్ల కొంతకాలానికి ఆ మూర్తియందే లగ్నమై నిలబడిపోతుంది. అన్ని మార్గాలలో భక్తి మార్గం సులభం. నీ ఇష్టదైవం పటంగాని, విగ్రహం గాని, నీ మనసులో తీరికైనప్పుడల్లా ధ్యానించుకో- దానివల్ల నీ మనసు నిలబడిపోతుందికర్మ చేయ డంలో మనం స్వతంత్రులం. కాని, కర్మఫలాన్ని అనుభవించడంలో అస్వతంత్రులం. దీన్నిబట్టి కర్మఫలాలు ఇచ్చేవాడు ఒకడున్నాడని తెలుస్తుంది. అతనికే పరమాత్మ అని పేరు.ఎవరు ఈ మానవ జన్మతో పాటు, సమస్త శక్తుల్ని మనకు ప్రసాది స్తున్నారో, ఎవరిని ఈ విశ్వమంతా ఎల్లవేళల ఉపాసిస్తుందో, ఎవరి ఆజ్ఞను సమస్త దేవతలు శిరసా వహిస్తున్నారో, ఎవరిని ఆశ్రయిస్తే మోక్షం లభిస్తుందో, ఎవరిని ఆశ్రయించకపోతే మళ్లీమళ్లీ జన్మలెత్తవలసి వస్తుందో- అట్టి దేవుణ్నే మొక్కాలని వేదం చెబుతుంది.

**ఉపనిషత్తులు ఏం చెబుతున్నాయి**

అసత్యాన్ని విడిచిపెట్టి సత్యాన్ని... చీకటిని విడిచిపెట్టి ప్రకాశాన్ని... మృత్యువును విడిచిపెట్టి అమృతాన్ని చేరుకోవాలని ఉప నిషత్తులు ప్రబోధి, స్తున్నాయి

**'సత్', 'జ్యోతి', 'అమృత'** శబ్దాలు పరమాత్మకే వర్తిస్తాయి. ప్రపంచం అసత్తు. అనగా సత్యం కానిది. పరమాత్మ సత్యం. కనుక అతడు సత్య స్వరూపుడు. అజ్ఞానమే చీకటి. పరమాత్మ పూర్ణ జ్ఞానం కలిగినవాడు. అతని జ్ఞానమనే వెలుగులో మన అజ్ఞానమనే చీకటి పటాపంచలమవుతుంది. కనుక పరమాత్మ 'చిత్' స్వరూపుడు. మనం మర్త్యు లం. అనగా మృఎత్యు ముఖంలో ఉన్నవారం. ఎప్పుడేమవుతుందో తెలియదు. ఇలాంటి మృత్యు వు నుంచి మనం బయటపడాలి. కనుక అమృత సిద్ధి పొందాలి. అమృతం అంటే శాశ్వతానందం. అది పరమాత్మలోనే ఉంది. కనుకనే ఆయన ఆనందస్వరూపుడు. అందుకే మనం ఎల్లవేళలా సచ్చిదానంద స్వరూపుడెన పరమాత్మనే ధ్యానిం చాలి. కనిపించే ఈ స్థూల ప్రపంచానికి మూల కారణమైన ప్రకృతి కూడా సత్ పదార్థమేకాని, అది జ్ఞానరహితమైనది. అనగా దానికి తెలివిలేదు. కనుక పరమాత్మకు బదులుగా ఈ జడ ప్రకృతిని ఎవరు ధ్యానిస్తారో వారు దుఃఖ రూపమైన అంధకారంలో పడిపోతారని వేదం చెబుతుంది. సర్వజ్ఞుడెన పరమాత్మ జడప్రకృతి కంటే భిన్నమైనవాడు. ప్రకృతి కారణంగా కలిగిన విశ్వానికి ఆకారం ఉంది. కాని అతనికి లేదు.

పరమాత్మ సర్వాంతర్యామి కనుక అతనిని పిలువలేం. సర్వాధారుడు కనుక అతనికెలాంటి ఆసనం ఇవ్వజాలం. ఎల్లప్పుడూ పవిత్రంగా ఉం టాడు కనుక అర్ఘ్య పాద్యాదులు సమర్పించలేమని శంకర భగవత్పాదులు 'పరాపూజా' అనే గ్రంథంలో శ్లోక రూపేణా రాశారు. జడానికి బదులు జ్ఞానాన్ని ఆశ్రయిం చడం వల్లనే ముక్తి లభిస్తుందని సాంఖ్య దర్శనం చెబుతుంది.ఈ దర్శనంలోనే ధ్యానమంటే ఏమిటో స్పష్టంగా ఉంది.విషయరహితమైన మనస్సుకే ధ్యానం అని పేరు. శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం అనే అయిదూ విషయాలు. వీటి నుంచి మనస్సు పూర్తిగా వెదొలగినప్పు డే ధ్యానానికి అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా ఆత్మ మనస్సు నుంచి కూడా విడివడి పరమాత్మ ధ్యానంలో మునిగిపోవాలి.

**ఈశ్వర సాక్షాత్కారం**

మనం ఎవరిని లక్ష్యంగా చేసుకొని ధ్యానిస్తు న్నామో, ఆ పరమాత్మకు సంబంధించిన జ్ఞానమే ప్రవాహరూపంలో ఉండాలి. పరమాత్మ సర్వ వ్యాపకుడెనప్పటికీ కేవలం మన హృదయంలో ఉన్న ఆత్మలోనే ఆయన దర్శనమివ్వగలడు. దీన్నే ఈశ్వర సాక్షాత్కారమని మన పెద్దలు చెప్పినారు. పరమాత్మ జడపదార్థం కాడు కనుక కనిపించడు. కాని, మన అనుభవంలోకి వస్తాడు. ఇదే ఈశ్వర సాక్షాత్కారం. ఆత్మ పవిత్రంగా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది. అందుకు మనం చేయవలసిం దల్లా ఆత్మకు పాపపంకిలాన్ని అంటకుండా జాగ్రత్తపడటమే. నీటిమీద చెత్తాచెదారం ఉంటే చంద్రుణ్ని ఎలా చూడలేమో, అలాగే ఆత్మకు పాపం అంటుకుంటే పరమాత్మను కూడా అను భవంలోకి తెచ్చుకోలేం. ---సమాప్తం----



# ప్రతీ కార్యకర్త సైనికునిలా పనిచేయాలి

## ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాంః గ్రామాలలో ప్రతీ కార్యకర్త సైనికునిలా పని చేయాలని రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కంబాల జోగులు పిలుపునిచ్చారు. నగర పంచాయితీ వార్డులలో 20 వార్డులకు చెందిన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు గడువు దగ్గిరకు వచ్చిందని, రాత్రి పగలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ సీపీ నవరత్నాలును వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పోరాట పటిమను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. బూత్ కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, టౌన్ యూత్ కన్వీనర్ వంజరాపు విజయకుమార్, పారంకోట సుధ, వెంపల లక్ష్మణరావు, గోపాలం, గొర్లె బ్రదర్స్, మంత్రిపూడి శంకర్, కరణం సుదర్శనరావు, చల్లా జయరామ్, అల్లిన జయలక్ష్మి, కోట రమ్య, బేతల నాగమ్మ, ఈశ్వరమ్మ, శాసపు వేణుగోపాలనాయుడు,తలచింతల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు నరసింగరావు

కాకినాడః భారతదేశ ప్రజలకు అనుగుణంగా అందరికీ వైద్యసేవలు అందుబాటులోనికి రావాలంటే వైద్య ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చెయ్యాలని ప్రభుత్వ వైద్యులకు ఆధునిక చికిత్సలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు పేర్కొన్నారు.ఏపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రిజెంటేటివ్ యూనియన్ 37వ రాష్ట్ర మహాసభలలో భాగంగా స్థానిక సూర్యకళా మందిరంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య వ్యవస్థలో మార్కెట్ శక్తులు ప్రవేశంచడంతో సామాన్యులకు వైద్య సేవలు భారం అయ్యాయన్నారు. మద్య తరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వైద్య వ్యవస్థకు జీడీపీలో కనీసం రెండు శాతం కేటాయించాలని, మందుల ధరలను తగ్గించాలని, ప్రభుత్వ మందుల కంపెనీలు పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. ఆయుష్మాన్ భారత్ ,ఆరోగ్యశ్రీ వంటి పథకాల్లో ఉన్న లొసుగులను సరిచేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయాలని,వైద్యుల ,పారామెడికల్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలనిడిమాండ్ చేసారు.ఈవిధంగా సేసినప్పుడే వైద్యం అందరికీ అందుబాటులోనికి వస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ బలోపేతానికి యూనియన్ మహాసభలలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువి.కృష్ణయ్య తెలిపారు.తమ సమస్యల పరిష్కారానికే కాక ప్రజల ఆరోగ్య సమస్యల మీద పోరాటం చేస్తున్న మెడికల్ రిప్రజెంటెటివ్స్ అభినందనీయమని డా.వాడ్రేవు రవి అన్నారు.కార్యక్రమంలో డా.ఎంబిఆర్ .శర్మ, డా.ఆనంద్, డా.ఆదిత్య సత్యప్రసాద్,డా. రమణారావు,మందుల కంపెనీల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పిఎస్ఎస్.శేఖరరెడ్డి, సిఐటియు రాష్ట్ర కోశాధికారి ఏవి. నాగేశ్వరరావు, అఖిల భారత ఉపాధ్యక్షులు బేబి రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు శేషుబాబ్జి, మెడికల్ యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు,ఏపి రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు,,పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సాయిరాం,రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన 400మంది పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ మత్స్యశాఖ ఆధ్వర్యంలో సదస్సు




కాకినాడః జాతీయ మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక రాయల్ పార్కు హోటల్ నందు దేశీయ మగూర్ చేపల జన్యుపరమైన అభివృద్ధి తదితర అంశాలపై సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ డీమ్డ్ యూనివర్శిటీవైస్ ఛాన్సలర్ డా.గోపాలకృష్ణ మాట్లాడుతూ దేశీయ మగూర్ చేపలలో జన్యుపరమైన అభివృద్ధి సాధించేందుకు తమ సంస్థ జనటిక్ విభాగం ద్వారా జరిగిన పరిశోధనలు ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు.ఈ ఫలితాలతో మాగూర్ చేపలలో పెరుగుదల ,అభివృద్ధి సాధించామన్నారు.మెళుకువలను పాటించి నాణ్యమైన చేపల ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రంలో డా.ఏకనాథ్,డా.బసవరాజ్,డా.జహగీష్‌దార్ ప్రసంగించారు.వివిధ సంస్థల శాస్త్రవేత్తలు ,పరిశోధక విద్యార్థులు,మాజీ ఉపకులపతి డా.కె.గోపాలరావు,డా.శ్రీనప్ప,కాకినాడ సంస్థ ఇన్‌చారి డా.మురళీధర్,రాష్ట్ర మత్స్యశాఖ ఉపసంచాలకులు కోటీశ్వరరావు, డా.అరుణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థిగా ముచ్చా శ్రీనివాసరావు

రాజాంః నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలచిన ముచ్చా శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించినట్లు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శ్రీనివాసరావు నియోజకవర్గంలో విస్తృతంగా కార్యకర్తలతో పర్యటిస్తున్నారు. జనసేన పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ పవన్ కల్యాణ్ ఆశయాలను, తద్వారా కొత్త నాయకత్వానికి ఒక్కసారి అవకాశం కల్పిస్తే రాష్ట్రాభివృద్ధి కచ్చితంగా చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నుంచి తనకు అభ్యర్థిగా గెలిపిస్తే స్థానిక సమస్యలపై పట్టు ఉన్నవాడిని కనుక సమస్యల నివారణకు తప్పక కృషి చేస్తానని అన్నారు.

# అదనపు పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల కమీషన్ అనుమతి



కాకినాడః ఈ నెల 22వ తేదీన జరగనున్న పట్టబద్రుల నియోజక వర్గ ఎన్నికల పోలింగ్ కు అదనంగా 33అర్జలరి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఎన్నికల కమీషన్ అనుమతి ఇచ్చిందని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. శుక్రవారం నాడు కాకినాడ కలక్టరేట్ నుండి జిల్లాలోని వివిధ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలక్టర్ కార్తి కేయ మిశ్రా మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రస్తుతం వున్న 299 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పోలింగ్ స్టేషన్లలో 1400లకు పైబడి ఓటర్లు వున్న 33 పోలింగ్ స్టేషన్ల లకు అదే ప్రాంగణంలో అదనపు పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించడం జరిగిందన్నారు.

ఈ ప్రదిపాదనలను ఎన్నికల కమీషన్ ఆమోదించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ పేపర్లను ఈ నెల 17వ తేదీన ఆయా డివిజన్ కేంద్రాలకు పంపించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పాల్గొనే ఓటర్లకు ఓటర్ల షిప్లను సంబంధిత బిఎల్ఓల ద్వారా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అదే విధంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను సిద్ధంచేయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్లు మరియు సహాయకుల ఏర్పాట్లను చేయాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఓటరు నమోదు కోసం ఆఖరి రోజైన శుక్రవారం వరకు వచ్చిన ఫారం-6 లను వారం రోజుల లోపు పరిష్కారించాలని అన్నారు. ఆయా నియోజక వర్గాలలో సాధారణ ఎన్నికల పరిశీలకులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా కలక్టరు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున, ఆర్ ఓ ఎమ్.వి.గోవిందరాజులు, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### నర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

డాబాగార్డెన్స్: ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న రాష్ట్ర నర్సింగ్ ఉద్యోగుల అలవెన్స్ లు, జీతభత్యాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నర్సింగ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు ఎంఎస్. నిర్మలకుమారి కోరారు. పే రివిజన్ కమిషనర్ అస్‌తోస్ మిశ్రాను కలిసి వినతిపత్రం అందించారు. నర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు పెంపు, సిబ్బందికి ఇవ్వవలసిన అలవెన్సులు, తదితర అంశాలపై వివరించారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు నిర్మల కుమారి పేర్కొన్నారు. సంఘం సభ్యులు సుభాషిని, రాధమ్మ, చాముండేశ్వరి, సుభద్ర, ఆశ, వెంకట్రావమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 17నుంచి పోలిపల్లి పైడితల్లి జాతర

రాజాంః పట్టణంలో వెలసియున్న పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములు ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయ శాఖ, వై . భద్రాజీ తెలిపారు. 19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగనున్నట్లు తెలియజేశారు. ఈ ఉత్సవ నిర్వహణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణం వద్ద విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 94వ వార్షిక జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19న వనం నుంచి ఘటాలు అమ్మవారి గుడికి చేరుకోవడంతో ఉత్సవం ముగుస్తుందన్నారు. ఈ ఏడాది సస్త్రుమారు 3 లక్షల మంది భక్తులు రానున్నట్లు అంచనా వేశారు.

***600 మందితో పోలీసు బందోబస్తు***

పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గట్టి భద్రతా చర్యలు చేపట్టినట్లు రాజాం పట్టణ సిఐ జి.వి. రమణ తెలిపారు. ఈ బందోబస్తు కార్యక్రమంలో సుమారు 600 మంది పోలీసు బలగాలను నియమిస్తున్నట్లు, పోలీసులకు ప్రతీ రోజూ 3 షిఫ్టులు ఉంటాయని, ప్రతీ షిఫ్టుకు 20 మంది ఉంటారని తెలిపారు. క్యూ లైన్ల వద్ద పోలీసు బందోబస్తుతోపాటు సుమారు 50 మంది వాలంటీర్లు కూడా తమ సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 20 మంది పోలీసులు మఫ్టీలో ఉంటారని తెలియజేశారు. గుడి వద్ద భద్రతా ఏర్పాట్ల పర్యవేణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. బొబ్బిలి రోడ్డులో మార్కెట్ యార్డు వద్ద, చీపురుపల్లి జంక్షన్ వద్ద, ద్విచక్రవాహనాలు, అలాగే ప్రైవేటు వాహనాల పార్కింగ్ స్థలాలను కేటాయించినట్లు తెలిపారు. నగర పంచాయితీ ఏఈ సురేష్ కుమార్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని యాత్రీకుల దాహార్తిని తీర్చేందుకు చల్లని పానీయాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్యామలరావు, కమిటీ ప్రతినిధులు డా. సలాది రామారావు, తులసీరావు, ఎ. వెంకట నాయుడు, మక్క అప్పలనాయుడు, వి. చినరామారావు, పి. గౌరీశ్వరరావు, అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి రాజు, వెంపల లక్ష్మణరావు, వి. రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ గారి ఆద్వర్యంలో అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కోంపెల్ల.మూర్తికుచిబోట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, సూపరింటెండెంట్ గొల్లు సత్యనారాయణ మరియు ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేసారు.

# చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరం

## టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్

రాజాంః రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని రాజాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోండ్రు మురళీ మోహన్ పేర్కొన్నారు. గురు, శుక్రవారం తన ప్రచార కార్యక్రమంలో భాగంగా బుచ్చంపేట, మేదరి వీధిలలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాజాం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మరొక్కసారి అవకాశమిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను శతశాతం అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కొనసాగాలంటే టీడీపీ ప్రభుత్వాన్ని ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలన్నారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. తనకు అవకాశమిచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో ఆయన వెంట గురవాన నారాయణరావు, నల్లా శ్రీనివాసరావు, జి.పి. నాయుడు, నంది సూర్యప్రకాశరావు, చిగురుకోటి రంగారావు, గార గున్నంనాయుడు, టంకాల కన్నంనాయుడు, కోరాడ రమాశంకర్, కడగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగురాలికి చీర పంచిన శాంతకుమారి



అరకు : అరకులోయ మండలం పకనగుడ పప్పుడువలస కొత్తవలస అరకులోయ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాచిపెంట.శాంతకుమారి విస్తృతంగా గడప గడప కార్య క్రమంలో పాల్గొని ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనె ప్రపంచంలో పెద్ద సముద్రం లాంటిది అని ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మద్యతరగతి కుటుంబాలకు ప్రతి పేదోడి కన్నీళ్ళు తుడిచే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వంకి ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో వికాలంగులకు వృద్దులుకి చీరలు దుప్పట్లు పంపిణి చేశారు.

# పోర గ్రామంలో మన ఊరు మన పోలీస్ కార్యక్రమం

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం పల్లం పరిధి పోర గ్రామంలో శుక్రవారం పోలీసులు మన ఊరు మన పోలీస్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాట్రేనికోన సబ్ ఇన్స్పెక్టర్ సుభాకర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు ను నిర్భయంగా వేయాలని సూచించారు.

మండల పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను ఏర్పాటు ఉంటుందని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుకు దూసుకుపోతున్న ముందడుగు ప్రజాపార్టీ




అన్నవరం : తూ.గో.జిల్లా ముందడుగు ప్రజాపార్టీ రాష్ట్ర పర్యటనలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం నియోజక వర్గం కో ఆర్డినేటర్ డి.సతీశ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు అయినా అయిన శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర పరిధిలో ఉన్న 175 స్థానాల్లో పోటీ చేస్తున్నట్టుగా ఇప్పటికే 75 స్థానాలు అభ్యర్థులు నియమించినట్లుగా పేర్కొంటూ ఈ పార్టీకి కులాలు వర్గాలు కులాలు ఇది పేదలకు, ధనికులకు మధ్య అలాగే అవినీతి రాజకీయాలకు, ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు మధ్య జరుగుతున్న బలమైన పోరాటం అనే ఈ పోరాటంలో ధన ప్రాబల్యం గానే అధికార బలములు గాని చూపించలేని నిరుపేద యువతకు,నిరుపేద ప్రజలకు,నిరుపేద మహిళలకు ప్రోత్సాహంతో సీట్లు కేటాయింపు చేయడం జరిగిందని ఈ పార్టీ మహిళలకు మొత్తంలో 50 శాతం సీట్లు ఇస్తూ వారు మన పార్టీ గౌరవించుకుంటూ వారికి సముచిత స్థానం కల్పించి లో ప్రధాన భూమికను పోషించడం జరిగిందని అలాగే యువత కి 100 శాతం కూడాఉపాధి విషయంలోనూ వారి హక్కులను కాపాడడంలో వారికి పరిశ్రమల స్థాపనతో బలోపేతం చేయాలని కార్మిక రంగాన్ని 25 అనుబంధంతో బలోపేతం చేయాలని రాష్ట్ర పరిధిలో జరుగు రైతులకు జరుగుతున్న అవినీతి నిర్లక్ష్యం వైఫల్యాలను పూర్తిగా ప్రభుత్వం బాధ్యులను చేయడం రాష్ట్ర పరిధిలో విద్యా రంగం ఏదైనా వల్ల వైద్య రంగాన్ని ,మహిళా రంగాన్ని బలోపేతం చేస్తూ రైతుల సమస్త విషయాలను పరిష్కారం చూసుకుంటూ నియోజకవర్గ ప్రజల్లో ఉన్న సమస్యలన్నింటిని వారివారి వర్గాలకు ప్రజల భాగస్వామ్యంతో ప్రజలకు జవాబుదారీ తనంతో ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్న 54 డిపార్ట్మెంట్ లోపాలను ప్రజలు ముంగిట నిలబెట్టి బాధ్యులను చేస్తూ ప్రజలను ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం ఎటువంటి సాంప్రదాయాన్ని అలవాటును ప్రజలకు సేవకులుగా ఉండే విధంగా చర్యలు చేపట్టడం మరియు ఇక రాబోవుకాలంలో అవినీతిపరుల అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు భరతం పట్టేందుకు ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రజల హక్కులకు భంగం కలుగకుండా చూసేందుకు బాధ్యత తీసుకోవటంతో పాటు జైలు కు పంపిన అటువంటి ముందడుగు ప్రజాపార్టీ తీసుకోబోతోందని నేటి ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీ తనం ఇవ్వకపోతే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సమావేశంలో హెచ్చరించడం అయింది. ఈ సమావేశంలో లో పార్టీ ఉపాధ్యక్షులు నాగేంద్ర రాజు పలివెల,పార్టీ జెనరల్ సెక్రటరీ ఎన్.ఎమ్. గ్రేస్ పార్టీ ట్రెజరర్ పి.పావని పార్టీ ఐటి హెడ్ ఆర్.ఫణి కుమార్, తూర్పు గోదావరి జిల్లా తుని నియోజకవర్గ కో ఆర్డినేటర్ జి.అప్పన,ప్రతిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ డి .వీరబాబు,రాజమండ్రి కొ ఆర్డినేటర్ పివిఐ ప్రసన్న కుమారి,రాజానగరం కొ ఆర్డినేటర్ సిహెచ్.రాదారాణి కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి వి.అప్పలకొండ, విశాఖపట్నం జిల్లా పాయకరావు పేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి బలరాముడు పార్టీ నాయకులు ఇండుగబల్లి. నూకరాజు,ఎ.నారయణ రెడ్డి,పెద్దాపురం నియోజకవర్గ నాయకులు,పెద్దాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ డి.సతీశ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ నిషాని ఉర్స్ ఉత్సవ వేడుకలు ....




కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు మర్రిపాలెం హజ్రత్ ఖ్వాజా గరీబీ నవాజ్ యుత్ అశోశియేషన్ కమిటీ సభ్యుల అధ్వర్యంలో హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ నిషాని ఉర్స్ ఉత్సవ వేడుకలు శుక్రవారం ఘణంగా నిర్వహించారు . ఈమేరకు

ఉర్స్ ఉత్సవ వేడుకల్లో బాగంగా శుక్రవారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు జోహార్ నమాజ్ అనంతరం ఖురాన్ పఠించారు ,

సాయంత్రం 4 గంటలకు మర్రిపాలెం పరిశర ప్రాంతల్లో చాదర్ ( పవిత్ర వస్త్రం ) చందన్ యాత్ర , అనంతరం మర్రిపాలెం వద్ద నున్న హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ నిషాని షరిఫ్ వద్ద

ఫతీహా నిర్వహించారు .కార్యక్రమంలో బాగంగా శనివారం సాయంత్రం చిన్నారులచే నాతే కలములు ఆలపించి ప్రముఖ మౌలానాలచే తకృర్ పఠిస్తామని అనంతరం మర్రిపాలెం పరిశర ప్రజలకు దావత్ (అన్నసమరాధన )నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు .

కార్యక్రమంలో ఖ్వాజా గరీబీ నవాజ్ యుత్ అశోశియేషన్ కమిటీ అద్యక్షుడు ఎ .డబ్ల్యు ఖాన్ , కార్యదర్శి ఖాజా మొహియుద్దీన్ పెద్ద సంఖ్యలో స్థానిక ముస్లిం సోదరులు పాల్గున్నారు.

## ఓటు హక్కు వినియోగం పై అవగాహన సదస్సు

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామములో ఓటు హక్కు వినియోగంపై డి.సి.పి. రవీంద్ర బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓట్లను వేయాలని , ఎవరైనా ఓటర్లను ప్రలోభ పరచినట్లయితే వెంటనే తమకు తెలియపరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం ఓట్లు నమోదు కొరకు ఆఖరు రోజు కనుక ప్రతి ఒక్కరూ తమ ఓట్లను నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ. డి.సి.పి. సురేషబాబు, ఎ.సి.పి ప్రసన్నకుమార్, మరియు భీమిలీ సి.ఐ. వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల17నుండి19 వరకు శ్రీశ్రీశ్రీ పోలమాంబ, కొత్తమ్మవార్ల జాతర

భీమునిపట్నం సంగివలస గ్రామంలో వున్నశ్రీశ్రీశ్రీ పోలమాంబ,కొత్తమ్మవార్ల జాతర మహోత్సవములు ఈ నెల 17 నుండి 19 వరకు మూడు రోజులు ఘనంగా జరుగుతాయని, దేవాదాయ ధర్మదాయశాఖ ఈ.ఓ.శేఖర్ బాబు తెలియజేసారు. భక్తులు కోరిన కోర్కెలను తీర్చే పోలమాంబ , కొత్తమ్మవార్లు, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలను కాపాడే కన్నతల్లిగా ప్రసిద్ధి చెందిందని, తెలిపారు .

ఆరోజుల్లో తెల్లవారు జామున 5 గంటల నుండి అమ్మవార్లకు కుంకుమార్చన మరియు ప్రత్యేక అలంకారాలతో పూజలు నిర్వహిస్తామని తెలియజేసారు.

## గీతం కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల "సాంకేతిక ఉత్సవం "

సాగర్‌నగర్ :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో గల అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ మెషీనరీ (ఎసిఎమ్) ఆధ్వర్యంలో 'టెక్సలెన్స్' సాంకేతిక యవజనోత్సవం శుక్రవారం ప్రారంభం అయింది. సిట్రెక్స్ సిస్టమ్స్ (బెంగళూరు) సంస్థ ప్రొడక్ట్ డవలప్‌మెంట్ డైరక్టర్ వై.టి. రామాంజనేయులు ముఖ్య అతధిగా హాజరై విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అద్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి, ఫ్యాకల్టీ సలహదారు డాక్టర్ టి. శంకరరావు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా విద్యార్థులకు కోడ్‌కిల్లర్ వంటి పలు సాంకేతిక పోటీలను, వర్క్‌షాప్‌లను నిర్వహించారు.

## గీతంలో ఎన్‌టిఆర్ హెల్త్ 'వర్సిటీ మహిళాక్రీడా పోటీలు

గీతం దంత వైద్య కళాశాల -ఆస్పత్రి ఆతిద్యంలో గీతం క్రీడా మైధానంలో మార్చి 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అంతర్‌కళాశాలల మహిళా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర ప్రసాద్ తెలిపారు.

డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఆధ్రప్రదేశ్, తెలంగాణా రాష్టాలలోని వైద్య కళాశాలలనుంచి దాదాపు 600 మంది వైద్య విద్యార్థినులు ఈ పోటీలకు హాజరవు తున్నారని పేర్కొన్నారు. ఈ పోటీలలో 28 జట్లు టైటిల్ కోసం తలపడతాయన్నారు.

## పార్టీ విజయానికి బూత్ కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలి

నర్సీపట్నం : టీడీపీ విజయానికి బూత్ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాలని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. మున్సిపాలిటీలోని బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో విజయ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బూత్ కన్వీనర్లు, ఏరియా కోఆర్డినేటర్లు, సేవా మిత్రులే కీలకపాత్ర అన్నారు. అయ్యన్నపాత్రుడు మన మీద నమ్మకంతో మనకు ఇచ్చిన బాధ్యతను అమలు చేస్తే భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. పార్టీ ఇచ్చిన సేవా మిత్ర యాప్ టాక్సులు పూర్తి చేయడంలో రాష్ట్రంలో కుప్పం తర్వాత నర్సీపట్నం నియోజకవర్గం రెండో స్థానంలో ఉందన్నారు.

అందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై నిరంతరం నిఘా

యలమంచిలి రూరల్ : జాతీయ రహదారిపై పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల సందర్భంగా జాతీయ రహదారిపై వెళ్లే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇక్కడ వాహనాల తనిఖీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ చేయడాన్ని కట్టడి చేయడానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

రూరల్ ఎస్సై ఆధ్వర్యంలో ఈ చెక్‌పోస్టు నడుస్తోంది.

## గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

సాగర్‌నగర్: స్థానిక చినవాల్తేర్‌లోని నగరపాలక సంస్థ ప్రాధిమిక పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆద్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిభిరం శుక్రవారం ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి పాఠశాలలో కంప్యూటర్ పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్దం చేసుకోవాలన్నారు.ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాద్యాతను మరవకూడదన్నారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ వైద్య బృందం ఆద్వర్యంలో 100 పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను సహితం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వీరేశ్వరస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ ,80 మందికి పైగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.శిభిరంలో బాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు జల సంరక్షణపై అవగాహన కల్పించారు.

# ఘనంగా ఎల్లమ్మ అమ్మవారి పండగ

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు .. మొక్కులు, ముడుపులు చెల్లింపు**

**- అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దక్షిణ వైసీపీ సమన్వయకర్త డా. పీవీఆర్**





జగదాంబ : గ్రేటర్ విశాఖ 27వ వార్డు ఎల్లమ్మతోటలో కొలువైయున్న శ్రీ ఎల్లమ్మ అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా అలంకరించి డప్పులు, మేళతాళాలతో అమ్మవారికి పలు విశిష్ట పూజలు నిర్వహించారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని అమ్మవారికి మొక్కులు, ముడుపులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ వారు పలు ఏర్పాట్లు చేశారు. రాత్రికి ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు భక్తులను అలరించాయి.

ఎల్లమ్మ దర్శనం పూర్వజన్మ సుకృతం..

ఎల్లమ్మ అమ్మవారి ఉత్సవాలలో పాల్గొన్న విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. పూజానంతరం డాక్టర్ పి.వి. రమణ మూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కొలువైన ఎల్లమ్మ దర్శనం పూర్వజన్మ సుకృతమని, ఎల్లమ్మ ఆలయ ప్రాంగణానికి ఆనుకుని ఉన్న తన కార్యాలయం నిత్యం అమ్మవారి అనుగ్రహంతో కళకళలాడుతూ ఉండాలని, తద్వారా నియోజకవర్గ ప్రజలంతా అమ్మవారి కృపాకటాక్షాలతో విలసిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.వి. రమణ మూర్తితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వై.యస్. వివేకానంద రెడ్డికి సంతాపం




విశాఖపట్నం : మాజీ మంత్రివర్యులు వై.యస్. వివేకానంద రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందడంతో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పక్కి దివాకర్ ,రాష్ట్ర, పార్లమెంట్, సిటీ, నాయకులు, నియోజకవర్గ లో గల వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## ఈనెల 17న ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం ఉదయం 26వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు.

స్థానిక చిన్న బజార్ లో ఉన్న డచ్ రోడ్డు లో ఈ నెల 17 ఉదయం 9 గంటనుంచి మధ్యాహ్నం 12.30 వరకూ జరుగుతాదని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9849581826 నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి మృతిపై

# సమగ్ర విచారణ జరిపించాలి

**విశాఖ వైకాపా దక్షిణ కార్యాలయంలో ఘననివాళులు**



డాబాగార్డెన్స్ : దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరుడు, మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి మృతిపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని, హంతకులను కఠినంగా శిక్షించాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం దక్షిణ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు , వార్డ్ అధ్యక్షులతో కలసి వైయస్ వివేకానంద రెడ్డి ఆత్మకి శాంతి చేకూరాలని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం డాక్టర్ పీవీ రమణమూర్తి మాట్లాడుతూ సీమ రాజకీయాల్లో ఆజాత శత్రువు గా పేరు ప్రతిష్టలు గాంచిన వివేకానందరెడ్డి రాయలసీమ రాజకీయాలలో కీలకపాత్ర పోషించారన్నారు.వైయస్ఆర్ మరణాంతర0 ఆ కుటుంబానికి పెద్ద దిక్కు గా ఉన్నారన్నారు. కడపజిల్లా లో వైయస్సార్ సీపీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ,కొండా రాజీవ్ గాంధీ,సనపల రవీంద్ర భారత్ షరీఫ్,అన్ని వార్డుల అధ్యక్షులు , పలు అనుబంధాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమ పిల్లలకు టవల్స్ పంపిణి



భీమునిపట్నం : తగరపువలస ( తాతా థియేటర్ ) ఎదురుగా వున్న అనూష ఆప్టికల్ అధినేత వడ్డి వెంకటరావు,సూర్యప్రభ, ల ముద్దుల కుమార్తె నిమీషా పుట్టిన రోజు సందర్భంగా కరుణ నిలయం అనాధ ఆశ్రమ పిల్లలకు,వికలాంగులకు టవల్స్ పంపిణి చెసారు. ఈ కార్యక్రమం లో వెంకటరావు వారి కుటుంబ సభ్యులు మరియు వెంపాడ శ్రీనివాసరెడ్డి , వెంకటలక్ష్మి , మేరి, రాంబాబు పాల్గొన్నారు.

## గల్లంతయిన ఓట్లను తిరిగి నమోదు

భీమునిపట్నం : భీమిలి డివిజన్ 17వవార్డు లో వున్న , కాళ్ళవీధి,గెడ్డవీధి,అప్పికొండ వీధి లో మార్పులు, తొలగించబడిన ఓటరు లను అధికారులు అప్పికొండ అప్పలనాయుడు, సంకురుబోతు జోగారావు లు తిరిగి ఫారం 6 నింపి జాబితాలోకి పెడుతున్నారు. గల్లంతయిన ఓట్లు ను తిరిగి నమోదు ఓటర్ ల లిస్టులో నమోదు చేస్తున్న అధికారులు.

ఈరోజు తో ఆఖరు తేదీ కావడంతో వారు ఇంటింటికి వెళ్ళి ఓటరు లిస్టులో పేరు ఉందా లేదా అని తెలుసుకొని కొత్తగా పెట్టి నవారికి,ఓట్లు తొలగించిన వాటికి దరఖాస్తులు నింపి తహసిల్దార్ కార్యాలయం లో అందజేసారు.

## భీమిలి టికెట్ ఎవరికిస్తారో అని అయోమయంలో తెలుగుతమ్ముళ్ళు

భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయం లో భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంటా.నూకరాజు మాట్లాడుతూ టీడీపి ఆవిర్భావం నుంచి పార్టీకి కంచుకోటగా ఉన్న భీమిలి నియోజకవర్గంలో ఈ రోజు వరకు అభ్యర్థిని నిర్ణయించకపోవడంతో స్థానిక నాయకులు అయోమయంలో వున్నారని. ఈ రోజు నియోజకవర్గ అభ్యర్థిగా స్థానిక నాయకులు ఎవరికిచ్చినా అందరం కలిసి గెలిపించుకుంటామని అన్నారు. 2014 సంవత్సరం లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గ ప్రజలు గంటా శ్రీనివాసరావు 37,000 ఓట్లు మెజారిటీ గెలిపించారని అయితే ప్రస్తుత రాజకీయ సమీకరణాలు దృష్ట్యా మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ని అధిష్టానం విశాఖపట్నం ఉత్తరం నియోజకవర్గశీ కేటాయించండతో భీమిలి సీటు ఎవరికిస్తారోనని తెలుగుదేశం పార్టీ నాయుకులు కార్యకర్తలు ఆందోళనతో ఉన్న దృష్ట్యా ఈ సమావేశం ఏర్పాటు చేశామని గంటా నూకరాజు తెలిపారు. భీమిలి నియోజకవర్గశీ లో 30వేల మంది తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యులు వున్నారని, రెండు లక్షల డబ్బయి వేల కు పైగా ఓటరులు ఉన్న ఈ నియోజకవర్గశీ లో ప్రస్తుతం టికెట్ ఎవరికిస్తారో తెలీకా నాయకులు ఆందోళనలో వున్నారని . అందుకే ఇంతవరకు బయట నుండి ఎవరు పోటీ చేసినా అధిష్టానం పిలుపు మేరకు మేము గెలిపించుకుంటున్నామని, అందుకే భీమిలి నియోకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అనే. ముద్ర వున్నాదని అన్నారు బయటనుండి వచ్చిన నాయకులు 5 సంవత్సరాలు ఇక్కడ ఉండడం, తరువాత ఎన్నికల్లో వారు వారి యొక్క అవసరాన్ని బట్టి వేరే నియోజకవర్గశీ కి వెళ్లడంతో, ఇక్కడ మళ్ళీ నాయకత్వం కోసం ఎదురు చూడవలసి వస్తోందని తెలిపారు. ఈ సమస్య ఉండకుండా సాహుద్దేశ్యముతో 2019 ఎన్నికల్లో అధిష్టానం స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలని కోరారు.

భీమిలి నియోజకవర్గ శీ లో కాపు, యాదవ, మత్స్యకారులు, నాగవంశం, పద్మశాలీలు, రెడ్డి, శెట్టిబలిజ , ఎస్. సి., ఎస్.టి లు నగరాలు మరియు ఉన్నత వర్గాలు వంటి సామాజిక వర్గాలు ఆర్థికంగా బలంగా ఉన్నవారు ఉన్నారని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక నాయుకులను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

స్థానికునికే టిక్కెట్ కేటాయిస్తే ఆ నాయుకుడుని గెలిపించి మీకు బహుమతిగా ఇస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, పద్మనాభం పార్టీ అద్యక్షులు కాళ్ళ నగేష్, 4వ వార్డు అద్యక్షులు దొరబాబు, భీమిలి డివిజన్ జనరల్ సెక్రెటరీ గొలగాని నరేంద్రకుమార్, 5వ వార్డు అద్యక్షులు పిల్లా నర్సింగరావు, 7వ వార్డు అద్యక్షులు శెట్టిపల్లి గోపి, 72వ వార్డు అద్యక్షులు పి.వి. నరసింహం, భీమిలి రూరల్ అద్యక్షులు డి.ఏ.ఎన్. రాజు, యరబాల. అనిల్ ప్రసాద్, సర్పంచ్ మైలపల్లి లక్ష్మణరావు, జిల్లా మహిళా నాయకులు జహనారా, మంగాదేవి, తగరపువలస డివిజన్ నాయకులు చిలకా. నర్సింగరావు,రవ్వ వెంకట రావు, కొప్పల కృష్ణ, మరియు ఆనందపురం భీమిలి రూరల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభరత్‌కి ఎం.పి. సీటు కేటాయించాలి



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ 28వ వార్డు అల్లిపురం వెంకటేశ్వర మెట్ట తెలుగుదేశం పార్టీ కార్యాలయం మేడ పైన డ్రోక్రా మహిళలు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ భీ ఫారంను మరల వాసుపల్లికే ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో దక్షిణ నియోజక వర్గంలో వాసుపల్లికి 18వేల చిలుకు మోజార్టీ రాగ ఇప్పుడు అది 30000 వేలు పై మోజార్టీతో గెలిపిస్తామని ఆయన అన్నారు.

అలాగే విశాఖపట్నం పార్లమెంట్ సీటు దివంగత నేత ఎం.వివియస్ మూర్తి మనవడు శ్రీభారత్‌కి ఎం.పి. సీటు ఇవ్వాలని మహిళా సంఘాలు మరియు తెలుగుదేశం కార్యకర్తలు తీర్మాణం చేసి ఈ-మెయిల్ మరియు ఫాక్స్ మెసేజ్‌లు పంపించి ఉన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాలు , విల్లూరి తిరుమల దేవి, సత్య, మాధవి వేణి, గైరమ్మ మరియు అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పారిశ్రామిక సంస్థల సుస్థిరత్వంలో
# వైఎస్ఆర్ పాత్ర అమోఘం

- విశాఖ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధిలో అదే మార్క్ ఎంవీవీతో సాధ్యం
- పారిశ్రామిక అభివృద్ధి చెందాలంటే ఎంవీవీ సేవలు అవసరం
- వైఎస్ఆర్ టీయూసీ నేతల స్పష్టీకరణ



విశాఖపట్నం: విశాఖ పార్లమెంట్ పరిధిలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలు నేడు పూర్తిస్థాయి సుస్థిరతను సంపాదించుకోవడంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి చేసిన సేవలు గొప్పవని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యన్నారాయణ అన్నారు.

ఎంవీపీ కాలనీ డబుల్ రోడ్డు పార్టీ ఆఫీసు ప్రాంగణంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ రాజకీయవ్యవహారాల ఇన్ ఛార్జి కంతేటి సత్యన్నారాయణ, పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్ పాల్గొన్న ఈ సమావేశంలో భాగంగా పాల్గొన్న ఎంవీవీ మాట్లాడుతూ , అస్థిరత్వంగా ఉన్న హిందుస్థాన్ షిప్ యార్డ్ ను డిఫెన్స్లో కలపి పూర్తి స్థాయి పరిపుష్టిని అందజేసిన వ్యక్తి వై.ఎస్ మాత్రమే ననీ, అలాగే ఆర్థికంగా ఎదుగుదల క్షీణించిన బీహెచ్ పీవీ వంటి సంస్థను బీహెచ్ఈఎల్లో కలిపి కార్మికుల ఉపాధి దెబ్బతినకుండా తోడ్పాటునిచ్చిన ఘనత వై.ఎస్.ఆర్ కే చెందుతుందన్నారు. విశాఖకే తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ సక్రమంగా నిలుపడానికి వై.ఎస్ .ఆర్ పోషించిన పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉన్న పలువురు వైఎస్ఆర్ టీయూసీ నేతలు మాట్లాడుతూ గతంలో వై.ఎస్.ఆర్ తరహాలో కార్మికుల ఉపాధికై అహర్నిశలు కృషిచేసే వ్యక్తిత్వం ఎంవీవీ సత్యన్నారాయణకు ఉందన్నారు. అటువంటి నాయకున్ని సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ లోక్సభ నుంచి గెలిపించి కేంద్రంగా విశాఖవాణి వినిపించేటట్టు తాము పరిపూర్ణ దన్ను ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర, తూర్పు నియోజక వర్గ సమన్వయకర్తలు కె.కె.రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్తో పాటు , ఆ పార్టీ వైఎస్ ఆర్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బద్రీనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వామనరావు, స్టీల్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి మస్తానప్ప, హిందుస్థాన్ షిప్ యార్డ్ ప్రధాన కార్యదర్శి చంటిబాబు, కేజీ హెచ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , పెద్ద సంఖ్యలో అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ శారదాపీఠం వారి
## వికారి నామ పంచాంగం ఆవిష్కరణ



పెందుర్తి: జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆశీస్సులతో విశాఖ శ్రీ శారదాపీఠ ఆస్థాన సిద్ధాంతి పండిత శ్రీ బుట్టే వీరభద్ర దైవజ్ఞగారిచే లిఖింపబడిన విశాఖ శ్రీ శారదాపీఠం శ్రీ వికారి నామ సంవత్సర గంటల పంచాంగమును నేడు పీఠప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామల దేవాలయ సన్నిధానంలో ఆవిష్కరించారు. ఈ సందర్భముగా శ్రీస్వామివారు అనుగ్రహభాషణ చేస్తూ విశాఖ శ్రీ శారదాపీఠంలో రాబోయే శ్రీ వికారి నామ సంవత్సరంలో జరిగే అన్ని కార్యక్రమాల వివరాలను పూర్తిగా ఈ పంచాంగములో నిక్షిప్తం చేయబడినది. ఈ సంవత్సరం దేశం మరియు రాష్ట్రముల యొక్క కాలగమనం ఎలా ఉంటుందో అనే విషయాలను పంచాంగములో వివరించారు అని శ్రీస్వామివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరపీఠాదిపతి బాలస్వామి, ధర్మాధికారి కామేశ్వరశర్మ మరియు పీఠంలో గల దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు.

## అగ్నిగుండంలో సుదర్శనుడు మరియు
# అప్పన్న నిజరూప సాక్షాత్కారం



సింహాచలం :శ్రీ సింహాచలం దేవస్థానం శ్రీ కృష్ణా పురం గోశాలలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న శ్రీ సుదర్శన నార సింహ మహా యాగంలో భాగంగా శుక్రవారం సుదర్శన ఇష్టి కార్యక్రమం వైదికులు నిర్వహించారు. ఈ ఇష్టిలో భాగంగా యాగ మంటల్లో శ్రీ సుదర్శనుడు సుదర్శన చక్ర రూపంలో, వరాహ స్వామి నిజ రూప దర్శనం అగ్నిలో సాక్షాత్కరించడంతో వైదికులు కొందరు భక్తులు ఆ రూపాలును చూసి ఇంతకన్నా దేవసాక్షత్కారం ఇంకేమి ఉందని భక్తితో నారసింహ అంటూ భక్తితో తన్మయత్వానికి లోనయ్యారు .

## ఓటు మారిస్తే
# మళ్లీ అంధకారమే

- రాగ ద్వేషాలకు అతీతంగా అభ్యర్థుల ఎంపిక
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: భావితరాలకు ఉపయోగపడే ప్రజా ఉద్యమంగా ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక ఎన్నికలు జరగాలని తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. పార్టీ నేతలతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అందరి అభిప్రాయాలు సేకరించి అభ్యర్థులను ప్రకటించడం చరిత్రలో ఇదే తొలిసారి అని అభివర్ణించారు. సుదీర్ఘ కసరత్తు చేసి గెలుపు గుర్రాలను ఎంపిక చేశామన్నారు. కార్యకర్తలు, ప్రజల అభీష్టం మేరకే రాగ ద్వేషాలకు అతీతంగా అభ్యర్థుల ఎంపిక జరిగిందని తెలిపారు. టికెట్ రాని వారెవ్వరూ నిరాశ చెందొద్దని, అందరి సేవలూ గుర్తించి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో తగిన ప్రాధాన్యం అందరికీ కల్పించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. ప్రకటించిన అభ్యర్థులందరినీ కార్యకర్తలు ఆశీర్వదించాలని అధినేత కార్యకర్తలకు సూచించారు.

## విశాఖ న్యాయస్థానాల ఉత్సవాలకు
# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆహ్వానం
## 29, 30, 31 తేదీల్లో జిల్లా కోర్టు ఆవరణలో ఉత్సవాలు



విశాఖపట్నం: విశాఖలో న్యాయస్థానాలు, న్యాయవాదుల సంఘం ఏర్పాటై 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 29, 30, 31 తేదీల్లో జిల్లా కోర్టు ఆవరణలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ శుక్రవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ను, విశాఖ జిల్లా పోర్టు ఫోలియో హైకోర్టు న్యాయమూర్తి శేష సాయిని విశాఖ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రాలను అందజేసి ఉత్సవాలకు ప్రత్యేక అతిధులుగా హాజరు కావాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణమోహన్,రాష్ట్ర సభ్యులు పి.నర్సింగ్ రావు, విశాఖ బార్ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు కె. శ్రీరాంమూర్తి డి. రమేష్, బీవీఆర్ మూర్తి, రాంజోగేశ్వరావు, బైపా అరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జోరులో
# పెద్దాపురం టీడీపీ



పెద్దాపురం : పెద్దాపురం తెలుగుదేశం టిక్కెట్ నిమ్మకాయల చినరాజప్పకు ఖరారు కావడంతో నియోజకవర్గంలో టీడీపీ ప్రచార రథంతో విస్తృత ప్రచారం ప్రారంభించారు. అందులో భాగంగా శుక్రవారం దివిలి గ్రామంలో కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాపై నమ్మకంతో, మళ్ళీ నాకు పెద్దాపురం నియోజకవర్గానికి అవకాశం ఇచ్చారని, నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నా గెలుపుకు అవకాశాలని ధీమా వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చేసి, పెద్దాపురాన్ని, రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో వుండే విధంగా కృషి చేసి, ప్రజలకు సేవలందిస్తానని చినరాజప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకా మృతి బాధాకరం

న్యూఢిల్లీ : వైఎస్ వివేకానందరెడ్డి ఆకస్మిక మృతిపట్ల పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ... వివేకానందరెడ్డి మృతి బాధాకరమని, ఆయనతో కలిసి తాము పని చేశామని గుర్తు చేసుకున్నారు. ఆయన చాలా సౌమ్యుడు, వివాదాలకు అతీతంగా వ్యవహరించేవారు. దిగజారిన రాజకీయ సంస్కృతికి వివేకానందరెడ్డి అతీతుడు. ఆయన కుటుంబ సభ్యులకు సీపీఐ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని నారాయణ పేర్కొన్నారు. టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు డీ.శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకానందరెడ్డి మృతి నాకు ఎంతో బాధ కలిగించింది. ఆయన కుటుంబంతో నాకు మంచి అనుబంధం ఉంది. ఒక మంచి స్నేహితుడిని కోల్పోయాను. ఆయన ఒక మంచి రాజకీయవేత్త. వివేకానందరెడ్డి మృతికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. ఈ ఆపద సమయంలో వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నా. అని ఆకాంక్షించారు. అలాగే మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ... వైఎస్ వివేకానందరెడ్డి మరణంతో ఓ నిజాయితీ గల నాయకుడిని ప్రజలు కోల్పోయారని అన్నారు.

## ఉక్కు ఉత్పత్తిలో
# విశాఖ స్టీల్ ప్లాంట్ నెం. 1

- మార్కెటింగ్లో 25 శాతం వృద్ధి సాధించాం
- స్టీల్ ప్లాంట్ సీఎండీ పి.కె. రథ్



విశాఖపట్నం: ప్రపంచ ఉక్కు ఉత్పత్తిలో విశాఖ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) మొదటి స్థానంలో ఉందని స్టీల్ప్లాంట్ సీఎండీ పి.కె. రథ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎండీ పీ.కె. రథ్ వివరాలు తెలియజేస్తూ స్టీల్ మార్కెటింగ్లో విశాఖ స్టీల్ అమ్మకాలు 25 శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. భారీ లక్ష్యంగా 25,500 కోట్ల టర్నోవర్ సాధించడం ఇదే మొదటి సారి అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా ప్రొడక్షన్, మార్కెటింగ్, మేనేజిమెంట్, ఫైనాన్స్ రంగాలలో అభివృద్ధి సాధించామన్నారు. స్టీల్ వినియోగంలో 7 శాతం వృద్ధి సాధించామని, ప్రపంచంలో ఉన్న 10 అత్యున్నత ఉక్కు కర్మాగారాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్కు స్థానం దక్కడం అభినందనీయమన్నారు. స్టీల్ ప్లాంట్ విస్తరణ, ఆధునికీకరణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, కోక్ ఓవెన్ బ్యాటరీ-2, మరో రెండు ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఫోర్స్ విల్ ప్లాంట్ ఉత్తర ప్రదేశ్లో నిర్మాణం జోరుగా సాగుతోందని ఈ ఏడాది సెప్టెంబర్లో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు. మేజర్ ప్రొడక్షన్ హార్డ్ మెటల్లో 13 శాతం, ఫినిష్డ్ స్టీల్లో 10 శాతం తదితర రంగాల్లో వృద్ధిలో ఉన్నామన్నారు. నేషనల్ స్టీల్ పాలసీ వచ్చాక దేశంలో ఇనుము, ఉక్కు పరిశ్రమ, గణనీయంగా కోలుకుంటోందన్నారు. విశాఖ ప్రతిష్టాత్మకమైన పోలవరం, స్టాట్యూ ఆఫ్ యూనిటీ, రోహతంగ్ టన్నెల్, మెట్రో రైలు ప్రాజెక్టుల్లో వినియోగిస్తున్నారన్నారు. కొలంబోలో విశాఖ ఉక్కు యార్డు నెలకొల్పి అమ్మకాలు సాగిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్ వేణుదగోపాలరావు, డైరెక్టర్ కమర్షియల్ పి. రాయ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ ఇంట్లో టీడీపీ కీలక నేత భేటీ

తూ.గో.జిల్లా: మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం నివాసంలో కాపు జేఏసీ నేతలతో తెలుగుదేశం పార్టీ కీలక నేత భేటీ అయ్యారు. ముద్రగడను టీడీపీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం. ముద్రగడ కుమారుడికి టికెట్ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు తెలియవచ్చింది. కాగా ముద్రగడ పద్మనాభం ఏ రాజకీయ పార్టీ వైపు ఉంటారనేది ఇప్పటి వరకు తేలలేదు. కాపు రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సమయంలో ముద్రగడ.. చంద్రబాబుకు అనుకూలంగా మారినట్లు కనిపించారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com